జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 338 విశాఖపట్నం | శనివారం 05 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# రైతులకు వెన్నుదన్నుగా ఆప్కాబ్..

## ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో ఏపీ సీఎం వైఎస్ జగన్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఆప్కాబ్ రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. విజయవాడలో శుక్రవారం జరిగిన ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో ఏపీ సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ కొత్త లోగో, స్టాంపును సీఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏపీ సీఎం జగన్ మాట్లాడుతూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కాబ్ అభివృద్ధిపై కేంద్రీకరించినట్టుగా సీఎం చెప్పారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలోనే ఆప్కాబ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంస్కరణలు తీసుకువచ్చిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. వైఎస్ఆర్ మరణం తర్వాత ఆప్కాబ్ ఇబ్బందుల్లో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని విప్లవాత్మక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని సీఎం చెప్పారు. డిజిటలైజేషన్ తో రైతులకు మరింత వేగంగా సేవలు అందనున్నాయన్నారు. ఆప్కాబ్ సేవలన్నీ మరింతగా విస్తరించనున్నాయన్నారు. ఆర్బీకే స్థాయిలోనే రుణాలు ఇచ్చే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఆర్బీకేలను ఆప్కాబ్ లతో అనుసంధానించామని సీఎం జగన్ చెప్పారు. ఆర్ బీకేలు రైతుల చేయి పట్టుకుని నడిపిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో మన ఆప్కాబ్ కు మంచి గుర్తింపు ఉందని సీఎం జగన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కాబ్ టర్నోవర్ రూ.36, 732 కోట్లకు చేరిందని సీఎం జగన్ చెప్పారు. 60 ఏళ్ల ఆప్కాబ్ ప్రయాణంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. విప్లవాత్మక మార్పులు ఆప్కాబ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయన్నారు. ఒక్క ఏలూరు డీసీసీబీ మినహా అన్ని డీసీసీబీలు లాభాల్లో నడుస్తున్నాయని సీఎం జగన్ గుర్తు చేశారు. రైతులకు ఆప్కాబ్ వెన్ను దన్నుగా నిలిచిందన్నారు. తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు అందిస్తున్నట్టుగా సీఎం వివరించారు. తమ ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థను రైతులకు మరింత చేరువగా తీసుకువచ్చిందన్నారు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ పనిచేస్తుందని ఏపీ సీఎం జగన్ తెలిపారు.

# చంద్రబాబు పర్యటన రక్తసిక్తం

## వైసిపి, టిడిపి కార్యకర్తల బాహబాహీ.. రాళ్ల దాడి.. పోలీస్ వాహనాలకు నిప్పు



పుంగనూరు,ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ కార్యకర్తల పరస్పర గొడవకు దిగడంతో అంగళ్లు దగ్గర హై టెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ బ్యానర్లను వైసీపీ కార్యకర్తలు చింపేయడం, ఆతర్వాత జరిగిన గొడవల్లో టీడీపీ ఎంపీటీసీ దేవేందర్ గాయపడ్డాడు. పోలీసులు సర్దిచెప్పినా రెండు వర్గాలు వినకపోవడంతో ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాళ్లదాడి తర్వాత వాహనాలను ధ్వంసం చేశారు. రెండు పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టారు. ఘర్షణను నివారించేందుకు ముందుగా లాఠీ చార్జీ చేశారు.. అదుపులోకి రాకపోవడంతో భాష్ప వాయువుని ప్రయోగించారు.. అయినప్పటికీ ఇరు వర్గాలు రెచ్చిపోయి దాడులు చేసుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంట్రీ మొదలు చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయం కూడా ఇలాంటి హైటెన్షన్ వాతావరణం కనిపించింది. మొదట పుంగనూరు మీదుగా చంద్రబాబు సోంపల్లి ప్రాజెక్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. అయితే గో బ్యాక్ చంద్రబాబు నినాదాలతో రోడ్డుపైకి వచ్చారు వైసీపీ కార్యకర్తలు. మొదట మొలకల చెరువు వద్ద భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.అదే సమయంలో అక్కడ మోహరించిన వైసీపీ శ్రేణులు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ శ్రేణులకు పోటీగా టీడీపీ శ్రేణులు మోహరించడంతో ఉద్రిక్తత ఎక్కువైంది. పోలీసులు సర్దిచెప్పినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. మరోవైపు పుంగనూరులోనూ ఉద్రిక్తత కొనసాగుతోంది. చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని ప్రకటించింది వైసీపీ. దీంతో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ఇప్పటికే పుంగనూరులో భారీగా మోహరించారు పోలీసులు. ఇక అక్కడి నుంచి బయలు దేరిన చంద్రబాబు పర్యటనకు అంగుళ్ల చేరుకుంది. అక్కడ వైసిపి శ్రేణులు చంద్రబాబు పర్యటనను ముందుకు సాగకుండా అడ్డుకున్నారు.. టిడిపి ఫ్లెక్సీలు, జండాలు పీకివేశారు.. టిడిపి శ్రేణులు వారిని నిలవరించేందుకు ప్రయత్నించడంతో వైసీపీ కార్యకర్తలు రాళ్లదాడికి దిగారు.. వారిని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారని టీడీపీ అధినేత మండిపడ్డారు. గాయపడిన కార్యకర్తలకు వెంటనే చికిత్స చేయించాలని పార్టీ నాయకులను చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా అంగళ్లలో మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. దాక్కోవడం కాదు, దమ్ముంటే రమ్మని పిలిస్తున్నానంటూ సవాల్ విసిరారు.

# ఏపీలో పంచాయితీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం..

## ఢిల్లీలో ఏపీ సర్పంచుల ఆరోపణ



న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆ రాష్ట్ర సర్పంచులు ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సర్పంచుల సంఘం, ఏపీ పంచాయితీరాజ్ చాంబర్ నేతలు గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిశారు. ఏపీలో గ్రామ పంచాయితీలకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని, ఈ విషయంపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత గల్లా జయదేవ్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తొలుత ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఢిల్లీ వచ్చిన సర్పంచుల్లో తెలుగుదేశం, జనసేనతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవాళ్లు కూడా ఉన్నారని.. పంచాయితీ నిధులను దారి మళ్లించడంతో మొత్తం పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యంగా మారుతోందని అన్నారు. ఒక చిన్న పని చేయడానికి కూడా సర్పంచుల దగ్గర నిధులు లేవని, మరోవైపు సమాంతరంగా వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నేతలను గ్రామ వాలంటీర్లు, గృహ సారథుల పేరుతో సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసి తమ హక్కులు, అధికారాలను హైజాక్ చేసిందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యం ఆలోచనలకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నడచుకుంటోందని ఆరోపించారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేటాయించిన పంచాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిందని దుయ్యబట్టారు. పంచాయితీ నిధులతో పాటు ఉపాధి హామీ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. అందుకే తాము ఢిల్లీ పర్యటన చేపట్టి కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి రేశ్వర్ పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిసి ఫిర్యాదు చేశామని అన్నారు.

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు

## వరదల్లో 12 మంది గల్లంతు



రుద్రప్రయాగ్ (ఉత్తరాఖండ్) :ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరాఖండ్‌లోని వరదల వల్ల గౌరీఖండ్ సమీపంలో కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో దాదాపు 12 మంది గల్లంతయ్యారని అధికారులు శుక్రవారం వెల్లడించారు. అలాగే ఈ వరదల వల్ల మూడు దుకాణాలు కొట్టుకుపోయాయని, గురువారం రాత్రి భారీ వర్షాలు కురవడంతో.. వరదలు సంభవించాయని అధికారులు పేర్కొన్నారు. రిలీఫ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని.. గల్లంతైన వారిని వెతకడం ప్రారంభించాయని, అయితే తప్పిపోయిన వారిలో ఇప్పటివరకూ ఎవరూ కనుగొనబడలేదని సర్కిల్ ఆఫీసర్ విమల్ రావత్ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడడంతో సహాయక చర్యలకు విఘాతం ఏర్పడుతుందని అన్నారు. తప్పిపోయిన వారిలో నేపాల్‌కు చెందిన వారు కూడా ఉన్నారని.. వారి సమాచారం సేకరిస్తున్నట్లు రావత్ అన్నారు.కాగా, వరదల్లో గల్లంతైన వారిలో వినోద్ (26), ములాయం (25), అషు (23), ప్రియాంషు చమోలా (18), రణబీర్ సింగ్ (28), అమర్ బోహ్రా, అతని భార్య అనితా బోహ్రా, వారి కుమార్తెలు, రాధిక, పింకీ బోహ్రా, కుమారులు పృథ్వీ (7), జటిల్ (6), వకిల్ (3)లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఆ కాల్వలను త్వరగా పూర్తి చేయండి: స్టాలిన్



చెన్నై, : గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో చేపడుతున్న వాననీటి కాల్వ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధికారులను పురమాయించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో రూ.178.91 కోట్లతో నిర్మిస్తున్న వాననీటి కాల్వ నిర్మాణ పనులను గురువారం ఉదయం సీఎం తనిఖీ చేశారు. ఆలందూరు జోన్ పరిధిలోని ఎంజీఆర్ రోడ్డులో రూ.71.31 లక్షలతో నిర్మిస్తున్న వాననీటి కాల్వను ఆయన పరిశీలించారు. హిందూ కాలానీ 4వ వీధి, ఎంజీఆర్ జంక్షన్ నుంచి నంగనల్లూరు వందడుగుల రహదారి, నంగనల్లూరు 47వ వీధి, ఆరవ మెయిన్ రోడ్డు, కుబేర మునసామి రోడ్డు మీదుగా వీరంగల్ వాగు వరకు 2.29 కి.మీ పొడవైన వాననీటి కాలువ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం 1.78 కి.మీ నిర్మాణం పూర్తయినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ నెలాఖరుకల్లా పెండింగ్ పనుల సహా నగరవ్యాప్తంగా వున్న కాలువల నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట



న్యూఢిల్లీ : పరువునష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. ప్రధాని మోడీ ఇంటి పేరు వ్యాఖ్యలపై క్రిమినల్ పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి విధించిన శిక్షపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. ఒక్కరోజు కూడా తక్కువ కాకుండా గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించడంపై ట్రయల్ కోర్టు జడ్జి సరైన కారణాన్ని వెల్లడించలేదని సుప్రీంకోర్టు జస్టిస్ బి.ఆర్.గవై, జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పరోక్షంగా చురకలంటించింది. రెండేళ్ల జైలు శిక్ష కారణంగా చూపుతూ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై పార్లమెంటు వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ వ్యాఖ్యలు కూడా తగినవి కావని కోర్టు పేర్కొంది. ప్రజా జీవితంలో ఉండే వ్యక్తి కొంచెం జాగ్రత్తగా మాట్లాడాలని, అందులోనూ రాహుల్ లాంటి వ్యక్తులు మరింత జాగరూకతతో వ్యవహరించాలని సూచించింది.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్



Sneha TV

NEWS IS RIGHT

## గన్నవరంలో ఆగని పంచాయితీ

విజయవాడ, ఆగస్టు 4, : వైఎస్ఆర్‌సీపీలో గన్నవరం సీటు వివాదం అంతకంతకూ ముదురుతోంది. తాను జగన్ తోనే వైసీపీలోనే ఉన్నానని గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. వైసీపీ నుంచే సీటు ఇస్తారని ఆశిస్తున్నానని.. అమెరికా నుంచి తీసుకు వచ్చి జగన్ నన్ను క్రాస్ రోడ్డులో నిల్చో పెడతారని నేను అనుకోవటం లేదని వివరించారు. జగన్, వైసీపీ అధిష్టానం నాకు అన్యాయం చేస్తారని అనుకోవటం లేదని.. గత ఎన్నికల్లో నేనే ఇక్కడ నుంచి పోటీ చేశానని గుర్తు చే శారు. గన్నవరం వేరే సీటు వారికి ఇచ్చామని ఇంకా ప్రకటన చేయలేదు కదా అని యార్లగడ్డ ప్రశ్నిస్తున్నారు. వల్లభనేని వంశీకే అక్కడ వైసీపీ టిక్కెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతూండటంపై ఆయన స్పందించారు. తాను టీడీపీలో నేను జాయిన్ అవుతా అనేది సోషల్ మీడియా ప్రచారం మాత్రమేనని యార్లగడ్డ వెంకట్రావు అంటున్నారు. పెనమలూరు సీటు ఇస్తా అని జగన్ అంటే నేను ఇండియా వచ్చాను?తర్వాత గన్నవరం సీటు నుంచి జగన్ పోటీ చేయమని చెబితే అక్కడ నుంచి పోటీ చేసానని వివరించారు. గన్నవరం లో వైసీపీని పటిష్టం చేశానని.. రిగ్గింగ్, దొంగ ఇళ్ళ పట్టాల కారణంగా ఓటమి పాలయ్యాని చెప్పారు వైసీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు. నేను గెలిచి ఉంటే నియోజక వర్గానికి ఈ ఖర్మ ఉండేది కాదని.. కొన్ని కారణాలతో గన్నవరంలో రాజకీయాలకు దూరంగా ఉన్నా తప్ప నియోజక వర్గానికి కాదన్నారు. జగన్ నాకు గన్నవరం అనే పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని తెలిపారు వైసీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు.అయితే గన్నవరం నియోజకవర్గం సీటు తనదేనని శాసన సభ్యుడు వల్లభనేని వంశీ చెబుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తనకు స్వయంగా హామీ ఇచ్చారని చెబుతున్నారు. స్థానిక నాయకత్వం పార్టీ కి వ్యతిరేకంగా కార్యకలాపాలను నిర్వహించటం సమంజసం కాదని వంశీ గతంలో బహిరంగంగా వ్యాఖ్యానించారు. అయితే తెలుగు దేశం పార్టి టిక్కెట్ పై గెలిచిన వంశీ, ఎన్నికల తరువాత పార్టీ మారి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలో చేరటం తో వివాదానికి కారణం అయ్యింది. వంశీకి సీటు ఇస్తే ఎట్టి పరిస్థితుల్లో తాము సహకరించేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశారు.ఎన్నికల సమయంలో పార్టీల్లో నేతల మధ్య విభేదాలు బయట పడట కామన్ గా జరుగుతుంటాయి. అయితే అధికార పార్టీలో గ్రూపుల గోల ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. అటు మంత్రి జయరాం నియోజకవర్గంలో కూడ అదే సీన్ కనిపిస్తోంది. కపట్రాళ్ల బొజ్జమ్మ మంత్రి నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉండటం పార్టీలో చర్చకు దారితీసింది. ఇటీవలే కపట్రాళ్ళ ఫ్యామిలీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఇలా వరుసగా వివాదాలు నెలకొంటున్న నేపధ్యంలో పార్టీలో పరిస్ధితులు పై అధి నాయకత్వం ప్రత్యేకంగా శ్రద్ద పెట్టింది.

## చికెన్ ధరలు దాటేసిన టమాటా

తిరుపతి, ఆగస్టు 4, :తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మదనపల్లె మార్కెట్లో కిలో రూ.224 ధర పలికిన టమాటా... చికెన్ ధరలను దాటేసింది. మార్కెట్ లో టమాటా ధరలు పీఎస్ఎల్వీ రాకెట్ గా పైపైకి దూసుకుపోతున్నాయి. తాజాగా టమాటా ధర కోడి మాంసం ధరలను దాటేశాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె మార్కెట్లో రికార్డు మోత మోగిస్తూ డబుల్ సెంచరీ కొట్టింది. మంగళవారం రూ.224 ధర పలికింది. అదేవిధంగా అనంతపురం జిల్లా కక్కలపల్లి టమాటా మార్కెట్ 15 కిలోల టమాటా బుట్ట రూ.3,200కు అమ్ముడుపోయింది. అంటే కిలో టమాటా సుమారు రూ.215 పలికింది. ఈ మార్కెట్ చరిత్రలోనే టమాటా ధర ఇదే అత్యధికమని వ్యాపారులు చెబుతున్నారు. కనగానపల్లి మండలం పాతపాలెంకు చెందిన బళ్లారి రాజు మంగళవారం కక్కలపల్లి మార్కెట్‌కు 90 బుట్టల టమాటాలు విక్రయానికి తీసుకురాగా..వీటిల్లో 79 బుట్టలు రూ.3,200 చొప్పున అమ్ముడుపోయాయి.మార్కెట్ కూరగాయల ధరలు మండిపోతున్నాయి. టమాటా, పచ్చిమిర్చి, ఉల్లితోపాటు మిగతా కూరగాయల ధరలు కూడా రాకెట్ లా ఆకాశాన్ని తాకుతున్నాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గిందని రైతులు అంటున్నారు. ఏపీ, మహారాష్ట్రలలో వర్షాలు, వరదల కారణంగా సరుకు రవాణాకు అంతరాయం కలిగిందని వ్యాపారులు చెబుతున్నారు. కొందరు వ్యాపారులు సరుకును బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. దీంతో సామాన్యుడి జేబుకు చిల్లుపడుతోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిలో టమాటా రూ.200 పైనే ఉంది. టమాటాతో ఇతర కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతుంటడంతో వంటల్లో టమాటా వాడకాన్ని తగ్గించేశారు. టమాటా, ఉల్లి, పచ్చిమిర్చి కూరగాయలు, నిత్యావసర ధరలు పెరుగుతున్నాయి. అయితే కోడి మాంసం ధరలు తగ్గుతున్నాయి. కొన్నిచోట్ల చికెన్ ధర కంటే టమాటా ధరలు అధికంగా ఉన్నాయి. మార్కెట్ లో కేజీ చికెన్ ధర రూ.200-రూ. 220గా ఉంది. టమాటాలు కంటే చికెన్ కొనడమే బెటర్ అని సామాన్యులు భావిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. కూరగాయల ధరలతో పాటు నిత్యావసరాల ధరలు చుక్కల్ని తాకుతున్నాయి.


## ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చేది తెలుగుదేశం పార్టీ ఒక్కటే



నూజివీడు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని నూజివీడు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, కౌన్సిలర్ కొమ్మని విజయ అన్నారు. నూజివీడు పట్టణం, 24వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్ల నుండి అవ్వ తాతల వరకు ప్రతి ఒక్కరికి మేలు చేసేలా చంద్రబాబు నాయుడు టిడిపి మేనిఫెస్టోలో నిర్ణయం తీసుకున్నారన్నారు. 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు, దీపం పథకం కింద ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇప్పటివరకు జగన్ రెడ్డి సహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని వైసిపి నాయకులకు, టిడిపి మేనిఫెస్టో ముచ్చెమటలు పట్టిస్తోందన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3,000 రూపాయలు వచ్చే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం మాదిరిగా బీసీలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసి ప్రతి ఒక్క వర్గానికి మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు టౌన్ పార్టీ సెక్రటరీ పల్లి నాగరాజు, ముద్దరకోలా జైలక్ష్మి, శ్రీరామ జైలక్ష్మీ, శీలం పద్మశ్రీ, జొన్నలగడ్డ శివలక్ష్మి, యనమదల ఉషారాణి, షేక్ గౌస్యభేగం, గోళ్ల చింతయ్య, షేక్ గౌస్, రంగరావు, పాదం సత్యాన్నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు**



పర్చూరు, ఆగష్టు 04, ప్రజా పాలన : సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగం గా, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయ ప్రదం చేయాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్య క్షులు, పర్చూరు శాసనసభ్య లు ఏలూరి సాంబశివరావు కోరారు.ఈ నెల 6వ తేదీ ఆది వారం మధ్యాహ్నం ఒంటి గంట కు గుండ్లకమ్మ డ్యామ్ ను, చంద్రబాబు పరిశీలిస్తారని తెలి పారు.ఈ సందర్భంగా రైతుల తో ముఖాముఖి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొం టారన్నారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గా లతో పాటు, పర్చూరు నియోజ క వర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలైన రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, మండల కమిటీ, గ్రామ కమిటీ నాయకు లు, తెలుగుదేశం పార్టీ అభిమా నులు,అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించండి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, ఊట్లవారి పల్లి ఆనందగిరిలో వెలసియున్న శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి 75వ ఆడికృతిక మహోత్సవాలు నిర్వహణపై సమీక్ష సమావేశం అన్ని శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పొరపాటు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచనలు చేశారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో ఎంత మందికి భోజనం, ప్రసాదాల



సదుపాయం కల్పించారో అంతకంటే ఎక్కువగా తయారు చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మరియు సభ్యులు, ఎంపీపీ, జడ్పిటిసి, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, పార్టీ కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పుంగనూరులో టీడీపీ శ్రేణులపై దాడి మాయని మచ్చ

**దాడిని ఖండించిన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి**

**వైసిపి దురాగతాలు పరాకాష్టకు చేరాయి**

**మాజీ సీఎం చంద్రబాబును అడ్డుకోవడం సిగ్గుచేటు**

**పుంగనూరు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి**



పర్చూరు, ఆగష్టు 04, ప్రజా పాలన : పుంగనూరు లో టీడీపీ శ్రేణులపై, వైసీపీ రాళ్లదాడి ప్రజాస్వా మ్యానికే మాయని మచ్చ అని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి అధినేత చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం, టిడిపి శ్రేణులపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. టిడిపి శ్రేణులపై వైసీపీ దాడులకు తెగబడుతున్నా.. పోలీసులు నిరోధించకపోవడం దారుణం అన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వదిలి టిడిపి శ్రేణులపై లాఠీ ఛార్జ్ చేయడం అధికారం పార్టీకి వత్తాసు పలకడానికి నిదర్శనం అన్నారు. దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహిం చడం సిగ్గుచేటు అన్నారు. దాడికి పాల్పడిన వైసిపి అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే హక్కు ను సైతం వైసీపీ హరిస్తుందన్నారు. రాష్ట్రంలో టిడిపికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు బెంబె లేత్తుతున్నారని అన్నారు. టీడీపీ జెండాను చూస్తేనే వైసీపీ నేతలు వణుకు మొదలైందన్నారు. బరితెగించి దాడికి పాల్పడుతున్నవారు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ అక్రమాలు, అఘాయిత్యాలు, దురాగతాలు పరాకాష్టకు చేరాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు పర్యటనను వైకాపా శ్రేణులు అడ్డుకోవడంపై సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడవే అన్నారు. వైసిపి పాలనలో ధ్వంసమైన ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్న అధినేతకు ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్రంలో భయానక వాతావరణ సృష్టించడం కోసం వైసీపీ కుట్రలు చేస్తుందన్నారు. పుంగనూరులో పోలీసులు అధికార పార్టీ కనుసన్నలలో పనిచేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని అన్నారు.జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కలిగిన చంద్రబాబును, రోడ్డుపై పోలీసులు లారీని అడ్డంపెట్టి ఆపడం సరికాదన్నారు. పుంగనూరు ఘటనపై విచారణ చేపట్టి, దోషులను శిక్షించాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు.

## తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



పెనుగంచిప్రోలు ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి గ్రా మంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దేవదాయ-ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ యస్.స త్యనారాయణ ఐ.ఏ.ఎస్ దర్శించుకున్నారు. కమీష నర్ కి దేవాలయ మర్యాదలతో స్వాగతం పలికిన కా ర్యని ర్వహణాధికారి కె.రమేష్ నాయుడు మరియు ధర్మకర్తల మండల చైర్మన్ శ్రీ ఇంజనం చెన్నకేశవరావు వారికి శ్రీ అమ్మవారి విశిష్టతను తెలియజేయడం జరి గినది. తదుపరి కమీషనర్ ఆలయం నందు జరుగు చున్న పలు అభివృద్ధి పరిశీలించి, వాటిని త్వరితగ తిన పూర్తి చేయాలని ఆదేశములు జారీ చేసి ఉ న్నా రు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక ఇంజనీర్ టి. వైకుంఠరావు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలి



చీరాల, ఆగస్టు 04, ప్రజా పాలన : విజయవాడలో ఈనెల 21,22 తేదీలలో జరుగనున్న ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహాసభల కు, ప్రతి ఒక్క ఉద్యోగి హాజరై, మహాసభలను జయప్రదం చేయాలని, ఏపీ ఎన్జీవో చీరా లతాలూకా అధ్యక్ష, కార్యదర్శు లు చింతా శేషుబాబు, కె.శ్రీనివా సరావు లు పిలుపు నిచ్చారు. చీరాల ఏపీ ఎన్జీవో భవనం నం దు, తాలూకా యూనిట్ అధ్య క్షులు చింతా శేషుబాబు అధ్య క్షతన,తాలూకా కార్యవర్గ స మావేశం జరిగింది.విజయవాడ లో జరుగనున్న మహాసభల కు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకాను న్నారని, ఉద్యోగుల న్యాయమై న డిమాండ్ల పరిష్కారానికి అవ కాశం ఉంది, కావున తప్పనిసరి గా ప్రతి ఉద్యోగి మహాసభ కు హాజరై, సభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చింతా శేషుబాబు, కె.శ్రీనివాసరావు లతో పాటు, సహాధ్యక్షులు అని ల్ కుమార్, ఉపాధ్యక్షులు రవి, సతీష్, సౌభాగ్యవతి, వీరకుమారి, భాషా, ప్రసాద్, శ్రీనివా స రావు, శ్యాంబాబు, బి. శ్రీనివాస రావు, వెంకట్, తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ముందస్తు అడుగులు పడుతున్నాయా..?

విజయవాడ, ఆగస్టు 4, :ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి వచ్చే మార్చిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ ఎప్పటికప్పుడు ముందే ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం ఊపందుకుంటూనే ఉంది. అయితే డిసెంబర్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఏపీ ఎన్నికలు జరగాలంటే.. ఏపీ అసెంబ్లీని సీఎం జగన్మోహన్ రెడ్డి రద్దు చేయాల్సి ఉంటుంది. కానీ సీఎం జగన్ ముందస్తుకు వెళ్లే ఆలోచన లేదని చాలా కాలంగా చెబుతూ వస్తున్నారు. కానీ రాజకీయ పార్టీలు మాత్రం నమ్మడం లేదు. మరో వైపు ఎన్నికల సంఘం కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఏపీలో సన్నాహాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్‌లో జరగాల్సి ఉంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. గత వారమే అన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించింది. సుదీర్ఘ కాలంగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేయమని ఆదేశించింది. ఆ మేరకు బదిలీల ప్రక్రియను దాదాపుగా పూర్తి చేశారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహాలు అసెంబ్లీ ఎన్నికల తర్వాత చేస్తారు. కానీ ఏపీలో మాత్రం.. అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. ఏకంగా రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించేశారు.డిసెంబర్ లో జరిగే తెలంగాణ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించిన కొద్ది రోజుల్లోనే ఏపిలోనూ నియమించడం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సంఘం ఏపీలోనూ ఎన్నికల ఏర్పాట్లు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జగన్ రెడ్డి ముందస్తు ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ తో సంప్రదించారని.. గతంలో పవన్ కల్యాణ్ అరోపించారు. అందులో భాగంగానే అసెంబ్లీని రద్దు చేయకుండానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేశారన్న అనుమానాలు మొదలయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం విశాఖలో సమావేశం నిర్వహించింది. ఓటర్ల జాబితా గురించి అని హైలెట్ అయింది కానీ.. ఎన్నికల సన్నద్ధత గురించి ప్రధానంగా చర్చించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు ఉండకూడదని ఆదేశించారు. అసెంబ్లీని సీఎం జగన్ రద్దు చేస్తేనే అధికారికంగా ఎన్నికల ప్రక్రియను ఈసీ ప్రారంభిస్తుంది. కానీ ఓటర్ల జాబితాపై అనుమానాలు.. ఫిర్యాదులు వెల్లువెత్తున్న సమయంలో నెల రోజుల్లో ఓటర్ల జాబితాను తప్పుల్లేకుండా మార్చేందుకు ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టారు. అంటే ఓటర్ల జాబితా కూడా రెడీ అయినట్లే. రిటర్నింగ్ ఆఫీసర్లను కూడా నియమించారు. అంటే.. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించేలోపు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీని రద్దు చేసినా.. ఎన్నికలు నిర్వహించాడనికి ఈసీ రెడీగా ఉ ందన్నమాటే. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆ దిశగానే ఉ న్నాయన్నది ఎక్కువ మంది అభిప్రాయం.

## సామాన్యుడికి అందుబాటులో లేని ధరలు

### మాజీ ఎమ్మెల్యే, పార్టీ పరిశీలకుడు నల్లగట్ల



గుడివాడ : వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యుడికి నిత్యవసరవస్తువుల నుండి పెట్రోలు అమ్మకాల వరుకు ఇతర రాష్ట్రలకు మనరాష్ట్రనికి ధరలలో వ్యత్యసం కనబడుతున్న ఈ ప్రభుత్వనికి బుద్ధ రావడంలేదని మాజీ ఎమ్మెల్యే పార్టీ పరిశీలకుడు నల్లగట్ల స్వామిదాసు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ టిడిపి అధ్వర్యంలో జరుగుతున్న భవిష్యత్ భద్రత కార్యక్రమాన్ని మరీంతగా ప్రజలలోకి తీసుకువెళ్లి ఈ ప్రభుత్వం సామాన్యుడిని ఏ విధంగా దొచుకుంటుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల ఉబీలో కురుకుపోయిందన్నారు. సంక్షేమ పథకల పేరుతో ప్రజలను దొచుకుంటునరన్నారు. ప్రజల కోసం పొరాటలు చేసే ప్రతిపక్షలపై అక్రమంగా కేసులు పెడుతున్నరన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన మీని మేనిఫిస్టాకు అధికారపార్టీ నాయకులకు చమటలు పడుతునయన్నారు. ప్రతేకంగా స్త్రీశక్తి పథకం వల్ల మహిళాలు అర్థికంగా బలబడం, ప్రయోజనకరంగా ఉందన్నారు. రైతులకు కావలసిన బరోసాను, యువతకు చేయుతా, విదేశీవిద్యాకు పూర్తి బద్రతను చంద్రబాబు వల్లే సాధ్యమౌతుందని ప్రజలను పూర్తి నమకం కలిగిందన్నారు. అందులో భాగంగానే అయన కూమార్డు లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రకృతితో పాటు అధికారలు నిర్లక్షం వల్ల రైతులకు జరిగిన పంట నష్టనికి నష్టపరిహారం అందజేయాలన్నారు. ఈ రాష్ట్రంలో నేడు సామాన్య, మధ్యతరగతి ప్రజలు నిత్యవసర ధరలకు బయపడిపోతున్నరన్నారు. ఇప్పుటికే విద్యుత్ చార్జిలను 7సార్లు పెంచి ప్రజల నడ్డి విరించారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టలను తీర్చగలేగే నాయకుడు చంద్రబాబు అన్ని అయన పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తునరన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, కార్యదర్శి పోలాసీ ఉమా, నాయకులు షేక్ జానీషరీఫ్, కంచర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో సర్వమత శాంతియుత సంఘీభావ ర్యాలీ




బద్వేల్ ప్రజా పలన ప్రతినిధి : మణిపూర్ మారణ హెూమాన్ని నిరసిస్తూ బద్వేల్ లో సర్వమత శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పట్టణ సి ఎస్ ఐ చర్చ్ ఆధ్వర్యంలో అన్ని పాస్టర్స్ అసోసియేషన్ సంఘాలు, బద్వేల్ ప్రజా సంఘాల పార్టీలు మరియు ముస్లిం మైనారిటీ లు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మణిపూర్ లో శాంతి స్థాపనకై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వినతి పత్రాన్ని ఆర్డీవో వెంకటరమణ కు అందించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ఐ సంఘ కాపరి రెవరెండ్ నందం ఐజక్, ఫాస్ట్ రేట్ కమిటీ సభ్యులు గోడ్డిటి ఎడ్వర్డ్, మూరుతోటి సునీల్ కుమార్, ప్రేమ్ స్వరాజ్, ఎన్ జ్యోతి ప్రసన్న లు పర్యవేక్షించారు.

## మొక్కలతోనే పర్యావరణ రక్షణ

### కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



ఇబ్రహీంపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 04: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణానికి రక్షణ కల్పించవచ్చని తెలిపారు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు. కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానంలో ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వారి తల్లి జ్ఞాపకార్థం మామిడి మరియు పలు రకాల పండ్ల చెట్లు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్ని చెట్లను నాటారు. అనంతరం హజరత్ సయ్యద్ షాబుఖారీ నిత్య అన్నదాన లంగర్ ఖానా లో దర్గాకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలుష్య యుగంలో పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లు నాటడమే మార్గమని, అందులోనూ పండ్ల చెట్లను నాటడంతో అవి పదిమందికి ఉపయోగపడే రకంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో వివిధ రకాల పళ్ళ చెట్లను పెంచాలని తెలిపారు. పేదల కొరకు ఇక్కడ జరిగే నిత్య అన్నదానం ఎంతో మంచి కార్యక్రమమని అన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్రియను వేగవంతం చేయండి..!

## కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపరాజిత సింగ్..!



మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 04, ప్రజాపాలన :ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపరాజిత సింగ్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, ఆడుదాం ఆంధ్ర, విద్యా సర్వే, జగనన్నకు చెబుదాం, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈనెల 21వ తేదీలోగా పూర్తి చేయవలసి ఉందన్నారు. నిర్ణీత గడువు సమీపిస్తున్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఇంటింటి పరిశీలన కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు పురోగతి సరిగా లేదని ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించి అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ల జాబితాను పక్కాగా పరిశీలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే సరైన పురోగతి రావాలన్నారుకొన్ని నియోజకవర్గాల్లో లింగ నిష్పత్తి అసాధారణంగా ఉందని దానిని సరిదిద్దాలన్నారు. ముఖ్యంగా 10:20 కి లోబడి నిష్పత్తి ఉండాలన్నారు. అలాగే ఓటర్లు-జనాభా నిష్పత్తి కూడా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. మృతి చెందిన, వలస వెళ్లిపోయిన, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్లిన మహిళల ఓట్లను సరైన విధానం అనుసరించి తొలగించాలన్నారు. ప్రతి ఓటరుకు ఇంటి సంఖ్య తప్పనిసరిగా వేయాలన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులకు సంబంధించి పక్కా ఆధారాలు తీసుకోవాలన్నారు. 6, 7, 8 క్లెయిముల్లో ప్రతి క్లెయిముకు సంబంధించి విచారించిన దస్త్రం సజావుగా నిర్వహించాలన్నారు. ఒకే ఇంటి సంఖ్య లో ఎక్కువ సంఖ్యలో ఉన్న ఓటర్లను సరిగా పరిశీలించి తప్పులుంటే సరిదిద్దాలన్నారు. పొంతన లేని ఓటర్లను కూడా గుర్తించి సరైన పద్ధతిలో సరిదిద్దాలన్నారు. సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వారానికి ఒకసారి తప్పనిసరిగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా గురించి వివరించాలన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి తీసుకొని విచారించి తగిన విధంగా పరిష్కరించాలన్నారు. ఇంటింటి పరిశీలన కార్యక్రమంలో బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం కూడా తీసుకోవచ్చన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఇంటింటి పరిశీలన కార్యక్రమంపై ప్రతిరోజు మండలాలు, పోలింగ్ కేంద్రాల వారిగా నివేదిక అందజేయాలన్నారు. నిర్ణయించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతి సచివాలయంలో ఐదు ఆటలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఓటర్ల నమోదు అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జుజ్జూరు గ్రామ ఉర్దూ పాఠశాల విద్యార్థుల వెతలకు మోక్షం ఎప్పుడు?

నంధిగామ ప్రజపాలన ప్రతినిధి :20 సవంత్సరాలు నుండి మైనార్టీ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వై సి పి ,టి డి పి నాయకులు యుద్ధప్రాతిపదికన ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలి లేకుంటే పాఠశాలకు వేరే దెగ్గర స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్న బి యస్ పి నియోజకవర్గ ఇంచార్జి యం పి టి సి బర్రె. ఉదయ్ కిరణ్ డిమాండ్ట్ ఇంటికింటికి బి యస్ పి కార్యక్రమంలో భాగంగా ఈరోజు బహుజన సమాజ్ పార్టీ నందిగామ నియోజకవర్గ శాఖ మరియు ఇంచార్జి బర్రె. ఉదయ్ కిరణ్ జుజ్జూరు గ్రామంలో గత 20 సవంత్సరాలుగా అభివృద్ధి లేకుండా నిరాదరణకు గురిఅవుతున్న మండల



పరిషత్ ఉర్దూ పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ విద్యార్థులు పడుతున్నటువంటి అవస్థలు చూసి ఆయన చాలా చలించి పోయారు. ప్రపంచ దేశాల విద్యార్థులు సాంకేతికంగా ముందుకు వెళ్తుంటే జుజ్జూరు గ్రామంలోని ఉర్దూ పాఠశాల విద్యార్థులు తమ బాల్యాన్ని స్మశాన వాటికలో వెల్లబుస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారుతున్నప్పటికి ఈ పాఠశాలను కానీ, విద్యార్థులను కానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు అని ఆయన తెలిపారు. ఇక్కడ విద్యార్థులు సుమారు 25 నుండి మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు తమ యొక్క విద్యను అభ్యసిస్తున్నారు. స్కూలు ప్రారంభించి సుమారు 20 సవంత్సరాలు అవుతున్నప్పటికి ఇప్పటికి వసతులు లేకుండా ,స్మశాన వాటికలోనే తమ బాల్యాన్ని వెల్లబస్తున్నారు అని తెలిపారూ. స్థానిక ప్రజలు ఎంత మంది నాయకులకు విన్నవించుకున్నప్పటికి వీరిని ఎవరూ కూడా పట్టించుకోలేదు అని తెలిపారు. గడచిన టి డి పి ప్రభుత్వ ప్రతినిధులు, యం యల్ ఏ కానివ్వండి, ప్రస్తుత అధికార యం యల్ ఏ కానివ్వండి ఈ సమస్యను పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇటువంటి ప్రదేశాలలో విద్యార్థులు తమ యొక్క విద్యను అభ్యసిస్తే వారి యొక్క మెదడు ఏ విధంగా మానసికంగా పరిణితి చెందుతుందో నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు అధికారుల పిల్లలేమో కార్పొరేట్ స్కూళ్లలో మరియు మైనార్టీ తరగతుల పిల్లలేమో స్మశాన వాటికలో చదువుతున్నారు అని ఇది ప్రభిత్వానికే సిగ్గు చేటు అని ఆయన తెలిపారు కావున తక్షణమే స్థానిక యంయల్ ఏ మరియు ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధప్రాతిపదికన ఉర్దూ పాఠశాలకు ప్రహరీ గోడను ఏర్పటు చేయాలి అని, లేకుంటే స్థలాన్ని వేరే ప్రదేశంలో కేటాయించాలని అని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీల ఓట్లతో అధికారలోకి వచ్చి నందిగామ నియోజకవర్గంలో వారిని పాతాళానికి తొక్కుతున్నారు అని రానున్న ఎన్నికల్లో ఈ రెండూ పార్టీలకు ఓటు అనే ఆయుధం ద్వారా తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు

## దళితుల ఇంటి స్థలాన్ని అన్యాక్రాంతం చేయటంతగదు: పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్



బద్వేల్ : దళితుల ఇంటి స్థలాన్ని అన్యాక్రాంతం చేయటం అగ్రకులాలకు సరికాదని ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు. శుక్రవారం కడప జిల్లా బద్వేల్ లో దళితుల ఇంటి స్థలాన్ని అగ్రకులాలకు చెందిన వారు దౌర్జన్యంగా కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపడుతున్న రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని బద్వేల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. వారికి సంఘీభావం తెలుపుతూ దళిత ప్రజా సంఘాలు తమ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నంపల్లి గ్రామం పొలం సర్వేనెంబర్ 17 70 లో పేద దళితుడైన గంజికుంట సంటెయ్యకు చెందిన 513 ఫ్లాట్ ను అగ్రకులాల వారు కబ్జా చేస్తున్నారని బద్వేల్ తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయిన ఎటువంటి చర్య తీసుకోకపోవడం అన్యాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత వేదిక రాష్ట్ర నాయకులు నారాయణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కెసి మునెయ్య ,పి శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

## మేరక పేరుతో వైసిపి నాయకులు ఎంత దొచ్చుకున్నరో ప్రజలకు తెలుసు: టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల



గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు జగనన్న లేఆవుటులో మట్టి పేరుతో ఎన్నికోట్లు దోచుకున్నరో ప్రతి ఒక్కరికి తెలుసుని, లబ్ధిదారులు పడుతున్న కష్టం, అప్పులు, మౌళిక వసుతులు కల్పించాలని డిమాండ్ చేస్తే దానిపై కొంత మంది అధికార అహంకరంతో, జరిగిన మోసాన్ని కప్పిపుచుకునేలా మాట్లాడం సిగ్గుచేటాని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో 170 ఏకరాలకు మట్టి ఎంత ఉంటే 4 అడుగులు ఎత్తు పేరుగుతోందో మీకు తెలుసాన్నారు. 170 ఎకరాలకు 170 ఎకరాల నుండి మట్టిని తీసుకు వస్తే కానీ అది 4 అడుగలు మేరక పెరుగుతుందన్నారు. కొడాలి నాని నిద్రహరలు మాని పనిచేసింది సొంత లాభాలకోసమేన్నారు. అయన మట్టిని కల్వల నుండి ఆక్రమంగా తొలించారని, ఆ ప్రాంతా ప్రజలకు తెలుసున్నారు. నేడు కొంత మంది నాయకలు డబ్బును అక్రమంగా దొచి వేస్తే దానికి కూడ గొప్పగా చెప్పాడం హస్యస్పదంగా ఉందన్నారు. రావి కుటుంబ గుడివాడలో సెంటు భూమి కూడ ఇవ్వలేదని పేర్కొనడం వారి అవివేకాతనానికి నిదర్శనమన్నారు. ఎన్టిఆర్, వాంబే, ధనియాల పేటలో ఇంటిస్థలాలు ఇచ్చింది రావి కుటుంబమన్నారు. రాబోయే రోజుల్లో రావి ఎమ్మెల్యే అయిన తరువాత పట్టణంలో వైసిపి చేసిన భూ కబ్జాలు, దొపిడిలను బయటపెట్టి ప్రజలకు అండగా నిలిస్తుమన్నారు. ఇప్పుటికైన వైసిపి నాయకులు మాయ మాటాలు చెప్పాడం మాని ప్రజలుకు మేలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పోలాసి ఉమా, షేక్ జానీషరీఫ్, పట్టపు చిన్నా, ముళ్ళపూడి రమేష్, రమదేణు వేణు, కోలవెన్ను గోపాలకృష్ణ, వికూర్తి పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 05, ఆగష్టు 2023

# నైరాశ్య రుతువు భగ భగలు!

'వానకన్నా ముందే వరదనా?', 'ఎండచే నీడ మెరయును'- ఈ సామెతలలో మొదటిది ఒక క్రమ రాహిత్యాన్ని సూచిస్తున్నదిబీ రెండోది ఒక సహజ సత్యం. అయితే అది ఇప్పుడు ఒక వైపరీత్యంగా మన అనుభవంలోకి వస్తోంది! నీడనూ మండిస్తున్న ఎండలు కాయడం లేదూ? వాతావరణ స్థితిగతులు గత రెండు నెలల్లో మున్నెన్నడు లేని విధంగా అస్తవ్యస్తమయ్యాయి. తొలుత జూన్‌లో ధరిత్రిపై ఎల్లెడలా అత్యుగ్ర ఉష్ణోగ్రత నమోదయింది. ఆ వెన్వెంటనే జూలై మొదటి పక్షం రోజులూ ఎన్నడూ లేని రీతిలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. జూన్‌లో ప్రపంచ మహా సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రత ఎన్నడూ లేని స్థాయిలో అత్యధికంగా ఉన్నదిబీ అంటార్కిటికా ఖండంలో మంచు మున్నెన్నడు లేని రీతిలో అతి పలుచగా ఉన్నది. చెప్పవచ్చిన దేమిటంటే చాలా దేశాలలో ఉష్ణోగ్రతలు రికార్డులు బద్దలు గొట్టాయిబీ వర్షపాతమూ అంతే. ఎడతెగని కుంభ వృష్టి ఎనలేని ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని మిగిల్చింది. మానవాళి మనుగడలో నైరాశ్య రుతువుకు ఇది ఆరంభం మాత్రమేనని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. నిజమే, ప్రాకృతిక ప్రపంచంలో సంభవిస్తున్న మార్పులు అంత సరళమైనవి కాదు మరి. మహాసముద్రాలలో అత్యుగ్ర ఉష్ణ తరంగాలు భారత ఉపఖండ భూభాగంలో రుతుపవనాల తీరుతెన్నులను మార్చి వేస్తున్నాయి. మధ్యధరా సముద్ర ప్రాంతాల నుంచి ఉద్భూతమై, శీతాకాలంలో ఉపఖండానికి మంచు, వర్షపాతాన్ని తీసుకు వచ్చే పశ్చిమ అలజడులు (వెస్టర్న్ డిస్ట్రబన్సెస్-స్థానిక పవనాలలో గాని, శీతోష్ణస్థితిలో గానీ సంభవించే ఆకస్మిక మార్పుల పర్యవసనాలు) అంతకంతకూ అస్థిరమవుతున్నాయి. ఆర్కిటిక్ ఖండంలో ఉష్ణోగ్రతల్లో సంభవిస్తున్న మార్పులతో ఇది ముడివడి ఉందని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ఈ ఏడాది జూన్ మాసాంతంలో వచ్చిన పశ్చిమ అలజడులు రుతుపవనాలతో ఢీ కొన్నాయి. ఫలితంగా తీవ్ర వర్షపాతం సంభవించింది. వరదలు వెల్లువెత్తాయి. విధ్వంసం బాధితులకు రోదనలనే మిగిల్చింది. ఇప్పుడు ఆ అలజడులు, ఊహించిన దాని కంటే అత్యధికంగా ఉన్న ఉత్తర అట్లాంటిక్ మహాసాగర ఉష్ణోగ్రతలతో మిళితమై తీవ్ర తుఫానులకు దారితీయనున్నది. అతి ముఖ్యమైన విషయమేమిటంటే శాస్త్రవేత్తల అనుసరించేందుకు నిర్దిష్ట వాతావరణ నమూనా అనేది లేదు. ఇప్పుడు మనమెంత మాత్రం భద్రమైన పరిస్థితులలో లేము. మున్నెన్నడూ లేని విధంగా ప్రకృతి దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన దురవస్థలో ఉన్నాము. అయినప్పటికీ ముంచుకొస్తోన్న ప్రకృతి ఉపద్రవాలకు మన ప్రతిస్పందన చాలా అసమగ్రంగా ఉన్నది! విపత్తులు సంభవించనున్నాయని తెలిసి కూడా వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండకపోతే ఎలా? వాతావరణ మార్పును నిరోధించడంలో మన అరకొర ప్రయత్నాల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. హరిత గృహ వాయువుల ఉద్గారాల తగ్గుదల ఎక్కడా తగ్గవలసిన స్థాయికి సమీపంలో లేదు. అవి యథావిధిగా భూతాపాన్ని పెంచుతూనే ఉన్నాయి. ఇదొక కఠోర వాస్తవం. మళ్లీ మళ్లీ చెప్పి తీరాల్సిన నిజం. సంపన్న, పారిశ్రామిక ప్రపంచం శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి వేసింది. స్వచ్ఛ ఇంధన వనరులను ఉపయోగించుకొంటోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని పెంచింది. ఈ చర్యల దృష్ట్యా భూతాపాన్ని తగ్గించడంలో సంపన్న దేశాలు తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నాయని మీరు భావించనవసరం లేదు. ఒకవేళ అలా భావిస్తే మీరు భ్రమలో ఉన్నారనేది స్పష్టం. కాలుష్యకారక ఉద్గారాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రపంచ దేశాలు చిత్తశుద్ధితో పూనుకున్నప్పుడు మాత్రమే భూతాప సమస్యకు పరిష్కారాలు లభిస్తాయని నిష్కర్షగా చెప్పక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే తమకు నిర్దేశించిన కర్బన ఉద్గారాల తగ్గుదల లక్ష్యాన్ని వేగవంతంగా సాధించేందుకు ప్రతి దేశమూ దృఢంగా సంకల్పించుకోవాలి.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రైతులు ఉన్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని రైతులు వాతావరణ మార్పుల పర్యవసానాలకు తీవ్రంగా నష్టపోతున్నారు. తరచు మారిపోతోన్న వాతావర?ణ స్థితిగతులు ఆ కష్ట జీవులకు వెతలనే మిగుల్చుతున్నాయి. పరిస్థితి ఎంతగా విషమించిందంటే తదుపరి పంట సాగుకు విత్తనాలు ఎప్పుడు వేయాలో వారికి అర్థం కావడం లేదు. సాధారణంగా రుతుపవనాల ఆగమనంతో నాట్లు ప్రారంభమవుతాయి. అయితే ఈ ఏడాది నాట్ల సమయం వచ్చింది, పోయింది. రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ప్రారంభించిన సాగుపనులు వరదలకో లేక అనావృష్టికో వ్యర్థమైపోయాయి. పంటల పంచాంగం (పంటల సాగు పనుల పట్టిక) అనేది లేకుండా పోయింది. రైతుల సమస్యలు మరింతగా పెరిగిపోయాయి. వాతావరణ వైపరీత్యాల ఫలితమిది. తరచు ఇది సంభవిస్తూనే ఉన్నది. ఈ వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కోవలసిన అవసరాన్ని గుర్తించామా? గుర్తించలేదనేందుకు అనేక నిదర్శనాలు కనిపిస్తున్నాయి. అయినా వాటిని ఉపేక్షిస్తున్నాం. మరింత ఘోరమైన విషయమేమిటంటే వ్యతిరిక్త చర్యలను అంటే ఆ వైపరీత్యాలను నిరోధించేందుకు దోహదం చేయని వాటినే తీసుకునేందుకే మనం శ్రద్ధ చూపుతున్నాం. వరద తాకిడికి గురయ్యే ప్రాంతాలలో భవన నిర్మాణాన్ని ఉధృతం చేస్తున్నాం. మురుగునీటి పారుదల వ్యవస్థలకు అవరోధాలు కల్పిస్తున్నాం. భవన నిర్మాణాలకై చెరువులు, సరస్సులు మొదలైన వాటిని పూడ్చివేస్తున్నాం. ఈ ధరిత్రిపై పిన్న వయస్సు పర్వతశ్రేణులు హిమాలయాలే అన్న వాస్తవాన్ని మనం విస్మరిస్తున్నాము. హిమాలయ ప్రాంతాల పర్యావరణం అతి సున్నితమైనది. అయితే అక్కడ మనం అనేక నిర్మాణ కార్యకలాపాలను ఉధృతం చేస్తున్నాం. భవనాల నిర్మాణం, రహదారుల ఏర్పాటు, జల విద్యుత్కేంద్రాల నిర్మాణంతో పాటు వివిధ మౌలిక సదుపాయల నిర్మాణాన్ని అతి వేగంగా చేస్తున్నాం. భౌతిక, సామాజిక విధ్వంసాలను ఉపేక్షిస్తున్నాం. పర్యవసానాలు ఎలా ఉన్నాయో మరి చెప్పాలా? వాతావరణ మార్పు పర్యవసానాల వల్లే ఈ విధ్వంసం సంభవించడం లేదు. మానవుల విచక్షణా రహిత కార్యకలాపాల వల్ల ప్రకృతికి జరుగుతున్న చేటు విషయమేమిటి? వాతావరణ మార్పు ఆ హానిని మరింత తీవ్రం చేస్తోంది. ఇదే అసలు నిజం. అంతకంతకూ విషమిస్తోన్న ప్రాకృతిక ఉపద్రవాలను నియంత్రించడమనేది ఇంకెంత మాత్రం మన చేతుల్లో లేదనే నిస్పృహలోకి జారిపోకుండా ఉండేందుకే నేను ఆ విషయాన్ని మరీ మరీ చెప్పుతున్నాను.

# ఆరో తరగతి చదివిన అహంకారి రాజు కథ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఒక భారీ బహిరంగ సభలో హిందీలో చెప్పిన కథ...నా తెలుగు పాఠకులకు అందిస్తున్నాను. అది ఇలా సాగుతుంది... "ఎవడో రాజుగారికి చెప్పాడు. దేశంలోని నోట్లు రద్దు చేరు. దేశంలో లంచగొండితనం, తీవ్రవాదం లేకుండా పోతారు అని. అంతే, ఒక రోజు సాయంత్రం రాజు గారు టి.వి లోకి వచ్చి నోట్లు రద్దు చేస్తున్నానని ప్రకటించాడు. ఏమయ్యిందీ? బ్యాంకుల ముందు పెద్ద పెద్ద క్యూలు కనిపించాయి. క్యూలలో ఎంతో మంది చచ్చిపోయారు. చిన్నా, చితక వ్యాపారాలన్నీ మూలపడ్డాయి. మరొకనాడు మరొకరెవరో వచ్చి రెండు వేల రూపాయల నోట్లు తీసుకురా అని చెప్పాడు. రాజుగారు తీసుకొచ్చారు. నాలుగేళ్ళ తర్వాత కొందరెవరో రెండు వేల నోట్లు రద్దు చేయమని అడిగారు. రాజు గారు అలాగే చేశారు. రాజు గారికి తెలివి లేదు. చదువు లేదు. ఎవడో వచ్చి చెప్పాడు. రైతుల బతుకులు తెల్లగా చేయడానికి నల్లచట్టాలు తెమ్మని. అవివేకపు రాజుకు ఆలోచించే శక్తి లేదు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చాడు. దేశంలోని రైతులందరూ రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేశారు. బుద్ధిహీనుడైన రాజు నిర్ణయంతో 750 మంది రైతులు మరణించారు. ఒక సంవత్సరం తర్వాత రాజు తన మూర?త్వం పక్కనపెట్టి, విధిలేక రైతు చట్టాలు రద్దు చేసుకోవాల్సి వచ్చింది.

రాజు తన మిత్రులను బాగా చూసుకునేవాడు. రాజు స్నేహితుడొకరు రూ. పది వేల కోట్లు దొంగతనం చేశాడు. రాజు అతణ్ణి విదేశాలకు పంపి రక్షించుకున్నాడు. రాజుగారికి మరొక ప్రియ మిత్రుడున్నాడు. రాజుగారు మొత్తం విమానాశ్రయాలను అతనికి అమ్మేశాడు. నౌకలు, పోర్టులూ అమ్మేశాడు. రాజుగారికి మరో ప్రియమైన ఫ్రెండున్నాడు. అతను అంతర్జాతీయ క్రీడారంగంలో ఎన్నో పతకాలు గెల్చుకుని వచ్చిన, మహిళా క్రీడాకారులతో అసభ్యంగా ప్రవర్తించాడు. రాజు అతణ్ణి చట్టానికి అప్పగించాల్సింది. కానీ, మహిళల్ని అవమాన పరిచిన మిత్రుడి గూర్చి ఒక్కమాట మాట్లాడలేదు.

ఆరో తరగతి చదివిన అహంకారి రాజు కథ ఇది! ఈ సువిశాల దేశంలోని ఒక మారుమూల గ్రామంలో ఓ రోజు ఓ పిల్లవాడు పుట్టాడు. జ్యోతిషుడొకడు చెప్పాడు తిమ్మిని బమ్మి చేసి ఎలాగైనా వీడు చాలా పెద్దవాడైపోతాడని! వాడికి చదువు మీద ధ్యాస ఉండేది కాదు. ఆరో తరగతిలో ఉండగా పాఠశాల రిజిస్టర్‌లో అతని పేరు కొట్టేశారు. అయితే ఊరికి కూతవేటు దూరంలో ఒక రైల్వేస్టేషన్ ఉండేది. ఈ పిల్లవాడు ఆ స్టేషన్‌లో చారు అమ్ముతుండేవాడు. ఎలాగైతేనేం ఆ పిల్లవాడు ఆ దేశానికి సమ్రాట్ అయిపోయాడు. రాజు చదువుకోలేదన్న విషయం మెల్లమెల్లగా దేశమంతా తెలిసిపోయింది. రాజుగారు



నొచ్చుకున్నారు. వెంటనే ఓ యం.ఎ. డిగ్రీ సృష్టించుకున్నారు. యం.ఎ. డిగ్రీ అబద్ధప్రదని - ఎవరికీ తెలియగూడదనుకున్నాడు. ఎన్ని విషయాలు రహస్యంగా ఉంచుదామనుకున్నా అన్నీ దేశ ప్రజల్లో చర్చనీయాంశాలైపోయాయి.

ఒకసారి దేశంలో ఒక మహమ్మారి ప్రవేశించింది. ఫలితంగా జనం ఎక్కడికక్కడ చచ్చిపోతున్నారు. ఒకడెవడో వచ్చి సాయంత్రం వేళ చప్పట్లు చరిపించమని, ప్లేట్లు మోగించమని సలహా ఇచ్చాడు. రాజుగారు టి.వి లో కనపడి దేశ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఆ చప్పట్లు మహమ్మారి వినిపించుకోలేదు. పైగా దేశం విడిచిపోలేదు. డాక్టర్ల అవసరం, మందుల అవసరం, ఇంజక్షన్ల అవసరం, వ్యాక్సిన్ల అవసరం ఉంటుందని దేశ ప్రజలకు తోచింది. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాల గూర్చి రాసిన రచయితలను, జర్నలిస్టులను, హేతువాదులను వెతికి వెతికి పట్టుకుని చంపించాడు. లేదా జైళ్ళలో వేశాడు. రాజుగారికి లేదా ఆయన సహచరులకు వ్యతిరేకంగా తీర్పులు చెప్పిన జడ్జిల్ని చంపించేవాడు. లేదా రాజ్యసభ సీట్లిచ్చి నోరు మూయించేవాడు.

ఓ రోజు భోరున వర్షం కురిసింది. ప్రకృతి విలయతాండవం చేసింది. అందులో ఆకాశవాణి పలికింది... ఇంత గొప్ప దేశంలో ఉన్న ప్రజలారా! మీరు రాజు గారి లాగా చదువురాని వారు కాదు. తెలివీ, వివేకం లేనివారు కాదు. ఎందుకు ఉపేక్షిస్తున్నారూ? మీరంతా వివేకవంతులు. అహంకారి రాజును దింపేయండి! అంది. అంతే!! ప్రజలు మేల్కొన్నారు. తిరగబడ్డారు. ఐకమత్యంతో రాజును ఎదిరించారు. రాజు దిగిపోయాడు. ఉత్తుత్తి 'అచ్ఛే దిన్' కాదు, నిజంగానే మంచి రోజులొచ్చాయి!"

భారత ప్రధాని ఇటీవలి అమెరికా పర్యటనను నిరసిస్తూ వాషింగ్టన్ డి.సి రోడ్ల మీద పెద్ద ఎత్తున పలు నిరసన కార్యక్రమాలు జరిగాయి. అందులో అమెరికా అధ్యక్ష భవనం సమీపంలో జరిగిన ఒక నిరసన కార్యక్రమంలో భారత జర్నలిస్ట్ నిరంజన్ టక్లే ఉపన్యాసం ఇలా సాగింది... "నేను ఇండియాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా 25 ఏళ్ళకు పైగా పనిచేశాను. నా చివరి ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఒక జడ్జి-జస్టిస్ లోయా ఎలా హత్య చేయబడ్డాడూ? అనేది. ఆ విషయం ఎందుకు చెపుతున్నానంటే, ఇండియాలో జర్నలిజం పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో మీరు అర్థం చేసుకుంటారని! అది 2017లో ఇండియాలో అతి పెద్ద సంచలనాత్మకమైన కథనం! నేను ఇప్పుడు ఈ సమావేశానికి ఎందుకొచ్చానంటే... అమెరికా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని, మానవ హక్కుల్ని పరిరక్షిస్తుందని, ప్రెస్‌కు, మీడియాకు పూర్తి స్వేచ్ఛనిస్తుందనీ విన్నాను. మరి వీటన్నిటినీ తొక్కిపెట్టి దుర్మార్గ పాలనను అందిస్తున్న భారత ప్రధానికి అమెరికా ప్రభుత్వం ఎందుకు స్వాగతం పలుకుతోందో మీ అందరికీ అర్థం కానట్టే, నాకూ అర్థం కావడం లేదు. 2002లో, గుజరాత్‌లో జరిగిన మారణకాండకు కారకుడు నరేంద్ర మోడీ. అప్పుడే కాదు, ఇప్పుడు కూడా ఒకటిన్నర నెలలుగా మణిపూర్‌లో మానవహననం జరుగుతోంది. జాతుల మధ్య విద్వేషాలు చెలరేగిపోయి మనుషులు హత్య చేయబడుతున్నారు. ఇళ్ళూ, వాకిళ్ళూ కాలిపోయి అనాథలై ప్రజలు రోడ్డున పడుతున్నారు. అయినా భారత ప్రధాని దాని గురించి ఒక్క మాట కూడా మాట్లాడడు. ఇప్పుడు భారతదేశంలో జరుగుతున్న వాస్తవాలు తెలుసుకుంటే ఎవరూ హర్షించరు. అలాంటిది, అమెరికా ప్రభుత్వం స్వాగతించడం, ఆయనగారు యు.ఎస్. కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో ఉపన్యసించడం అవసరమా? ఆయనకు ఎలాగూ సిగ్గులేదు. ఆహ్వానం పలుకుతున్న అమెరికా ప్రభుత్వానికైనా ఉండాలి కదా ?

ఇదిగో చూడండి. జడ్జి హత్య గురించి నేను రాసిన పుస్తకం ఇదే (హు కిల్డ్ జడ్జ్ లోయా). ఇప్పుడు కేంద్ర హోంమంత్రిగా ఉన్న అమిత్‌షా ఒక నేరస్థుడు-అని తీర్పు చెప్పిన సిబిఐ స్పెషల్ కోర్టు జడ్జిని నిర్దాక్షిణ్యంగా అమిత్ షా చంపించాడు. ఆ తరువాత 15 రోజులకు వచ్చిన కొత్త జడ్జి తీర్పుకు సంబంధించిన ఒక్క పేపరు కూడా చూడకుండా అమిత్ షా నిర్దోషి అని తీర్పు ఇచ్చాడు. ఇండియాలో న్యాయ వ్యవస్థ ఎలా పని చేస్తోందో ఎత్తి చూపడానికే అన్ని వివరాలు సేకరించి నేను ఈ పుస్తకం రాశాను. ఇప్పుడున్న ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. స్వేచ్ఛకు, మానవ హక్కులకూ వ్యతిరేకం.

వివేచన లేని ఒకానొక మనిషి నా దేశానికి ప్రధానిగా ఉన్నాడని ఇక్కడ వాషింగ్టన్ డి.సి.లో వైట్‌హౌస్ దగ్గరలో నిలబడి చెప్పుకోవడానికి నేను సిగ్గు పడుతున్నాను. నేను తిరిగి ఇండియాకు వెళ్ళిపోతాను. వెళ్ళిపోయాక ఏమవుతుందో నాకైతే తెలియదు. కానీ, పోరాడడానికి సిద్ధపడే మళ్ళీ నేను నా దేశానికి వెళతాను. భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి మానవీయ విలువల్ని పరిరక్షించుకోవడానికి భారతీయులంతా ఏకం కాక తప్పదు-చదువు, నైతికత, క్రమశిక్షణ ప్రపంచ జ్ఞానం, ఇంగిత జ్ఞానం ఏవీ లేని ఈ ప్రస్తుత పాలకుల్ని దింపేసే వరకు భారతీయులెవరూ నిద్రపోరు. అనునిత్యం పోరు సల్పుతూనే ఉంటారు - జైహింద్!" అని ముగించారు నిరంజన్ టక్లే !

# ఓటే ప్రజాస్వామ్య వజ్రాయుధం!

జనస్వామ్య తులాభారంలో ప్రతి ఓటు తులసిదళమే. అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం, అడ్డగోలుగా ఓటర్ల జాబితాలో జొరబడిన దొంగ ఓట్లను తొలగించడం ఎన్నికల సంఘం బాధ్యత. కానీ అందులో ఎన్నికల సంఘం దారుణ వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఓటర్ల జాబితానే కట్టుదిట్టంగా రూపొందించలేని బలహీనత ఎన్నికల సంఘంలో కనపడుతోంది. రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్ల దన్నుతో గెలవాలని చూస్తున్నది అధికార వైసీపీ. రాష్ట్రంలో లక్షల్లో దొంగ ఓట్లు నమోదయ్యాయి. ఓటర్ల జాబితాలో భారీగా జరిగిన అవకతవకలపై ఈసీకి పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఎన్నికల విధుల్లో వంలంటీర్లు తలదూర్చవద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చినా అమలు కావడం లేదు. వలంటీర్ల సాయంతో ప్రతిపక్షాల ఓట్లను తొలగించడం దారుణం. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ సాగిస్తున్న దొంగ ఓట్ల అరాచకం సామాన్యమైనది కాదు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే గెలవడం సాధ్యం కాదన్న భయం అధికార పార్టీని వెంటాడుతుంది. దొంగ ఓట్లతో ప్రజలను ఓడించాలని చూస్తున్న వారి పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. అందుకోసం ఓటర్ లిస్టులో తమ పేరు ఉన్నదో, లేదో తెలుసుకోవడం, లేకపోతే ఓటు చేర్పించుకోవడం ఓటు హక్కు వున్న ప్రతి పౌరుడి బాధ్యత. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ఓటు వేయడంపై కూడా ప్రతి పౌరుడికీ గురుతరమైన బాధ్యత ఉంది. కానీ కొంతకాలంగా కొందరు తమ ఓటు వినియోగించడం పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. ఓటే ప్రజాస్వామ్య వజ్రాయుధం. కొందరు చదువుకున్నవారు, ఉద్యోగులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కొన్ని దేశాల్లో ఆర్థిక, సామాజిక ఉన్నత వర్గీయులు, వయోవృద్ధులు సైతం ఓటు వేస్తారు. కానీ మన దేశంలో సంపన్నులు, విద్యావంతులు, మధ్యతరగతి వారిలో ఎక్కువమంది ఓటింగుకు దూరంగా ఉంటున్నారు. ఒక పక్కన తాము నిర్లక్ష్యానికి, దోపిడీకి గురవుతున్నా ఓటు వేయడానికి మాత్రం ఆసక్తి చూపించడం లేదు. అసమర్థత, అవినీతిపై ఆవేదన చెందేవారు, ఆలోచించగలిగినవారు ఓటును బాధ్యతగా వినియోగిస్తేనే సమాజానికి, భావితరానికి మేలు జరుగుతుంది. మంచివాళ్ళు ఓటింగ్‌కు దూరంగా ఉండటం చెడ్డ ప్రభుత్వాలు ఏర్పడడానికి దారితీస్తుంది. ఓటర్ల నిస్పృహ, అలసత్వం వల్ల రాష్ట్ర భవిష్యత్ దెబ్బతింటుంది. కొందరు ఓటర్ల అజ్ఞానం మిగిలిన అందరి భద్రతకు ముప్పు తెస్తుంది. సమర్థత, నిజాయితీతో ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించే వారికి ఓటు వేయకపోతే సమస్యలు, బాధలు కోరి తెచ్చుకున్నట్లే. తమ కోసం కష్టపడి తమకు మేలు చేసే సేవాభావం, అంకితభావం ఉన్న నాయకుడు ఎంత కీలకమో ఓటర్లు గుర్తించాలి.ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు సమర్థ పాలనే శరణ్యం. చీకట్లు కమ్మిన సీమాంధ్రలో వెలుగులు నింపే కాంతిపుంజం ఓటే. స్వార్థం, అవినీతి, అక్రమాలు, అసమర్థత, అరాచకంపై ఓటుతో తిరగబడాలి. నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, పట్టుదల, దీక్షాదక్షతలకు పట్టం కట్టాలి. రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు నడిపించే సమర్థ నాయకత్వాన్ని ఎన్నుకోవాలి. సమర్థ నాయకత్వం ఉంటే రాష్ట్రం, రావణకాష్ఠం అయ్యేదా? ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలేవా? లక్షల కోట్ల ప్రజాధనం, ఖనిజ సంపద దుర్వినియోగమయ్యేదా? అమరావతి ఆగమయ్యేదా? పోలవరం నిలిచిపోయేదా? విద్యుత్తు వ్యవస్థ కుప్పకూలేదా? వేల కోట్ల రూపాయల విద్యుత్తు చార్జీల భారం ప్రజలపై పడేదా? నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగేవా? ప్రాజెక్టుల నిర్మాణం నిలిచి పోయేదా? పరిశ్రమలు పారిపోయేవా? మభ్యపెట్టే మాటలతో ఓటర్లను మరోసారి ఓడించి, తాము గెలవాలని చూస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. సంకుచిత రాజకీయం నూరిపోసి ప్రజలను తప్పుదారి పట్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని ఆరాటపడుతున్న వారిని ప్రజలు గుర్తించాలి. నాయకుడు పదిమందికి మార్గదర్శకుడై, ఆదర్శంగా ఉండేలా చూసుకోవాలి. ప్రజల కోసం శ్రమించే వారే నాయకులు. కానీ స్వలాభం కోసం, పదవుల కోసం, అక్రమాలకు పాల్పడేవారు నాయకులు కాదు. అవినీతి, అరాచకం, అవకాశవాదం తప్ప ఎటువంటి ప్రజాసిద్ధాంతం లేకుండా అవినీతి పునాదులపై పార్టీలు స్థాపించి అసలైన జనోద్ధారకులం తామేనని ప్రజల కళ్ళుగప్పి కొందరు అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారు. అనేక విధాలుగా రాజ్య వ్యవస్థలను ఏ కీలుకాకీలు విరిచేసి సమస్త ఖనిజ సంపద దోచేసిన వారికి, ఓట్ల కోసం నిజాలకు తూట్లు పొడవాలని చూస్తున్న వారికి ఓటుతో గుణపాఠం చెప్పాలి. ప్రజలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన సమయమిది. మంచిని, మానవత్వాన్ని, నీతి, నిజాయితీలను, వనరులను కాపాడే వారికి, ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించే వారికి ఓటు వేయాలి. మంచిని పొందాలంటే మంచి వ్యక్తులు అధికారంలోకి రావాలి. సమర్థులను ఎన్నుకోవడం అందరి బాధ్యత. రాష్ట్రంలో జరుగుతున్న, తమ చుట్టూ జరుగుతున్న పరిణామాలను ప్రజలు గుర్తించాలి. ప్రజాప్రయోజనాలను విస్మరించి స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్న నేరచరితులను, అవినీతిపరులను, అసమర్థులను ఓటు అనే ఆయుధంతో వదిలించుకోవాలి. అలాగే రాష్ట్రంలో యువశక్తి అనన్య సామాన్యమైనది. అటువంటి యువత రాష్ట్రాభివృద్ధికి పునరంకితం కావాలి. యువతకు తగిన నైపుణ్యాలను కల్పించి, వారిని సుశిక్షుతులుగా మార్చి ఆధునిక సవాళ్ళకు అనుగుణంగా తీర్చిదిద్దే నాయకత్వం నేడు యువతరానికి అవసరం. యువత సమర్థ నాయకుడికి ఓటు వేస్తేనే వారి భవితకు బాటలు పడతాయి. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది. కాబట్టి ప్రజాస్వామ్య వజ్రాయుధం ఓటే అని ఓటర్లు గుర్తించి సరియైన వారిని ఎన్నుకోవాలి.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు అశాదీపంగా బిఇ (ట్రైనింగ్ ఇంటిగ్రేటెడ్) డిగ్రీ ప్రోగ్రామ్



ప్రజాపాలన ప్రతినిధి: పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం హెచ్ఎల్ మండో ఆనంద్ ఇండియా సంస్థ తమిళనాడులోని అన్నా యూనివర్శిటీ సహకారంతో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో అందిస్తున్న బి.ఇ (ట్రైనింగ్ ఇంటిగ్రేటెడ్) డిగ్రీ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కోర్సులో చేరేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ కాలపరిమితిని ఆగష్టు 11 వరకు పొడిగించిన నేపధ్యంలో ఈ సమీకృత శిక్షణా డిగ్రీ ప్రోగ్రామ్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ డిగ్రీని కొనసాగిస్తూ, పరిశ్రమకు అవసరమైన పూర్తి స్ధాయి శిక్షణను పొందగలిగేలా ఈ కోర్సును రూపొందించారని, కాంచీపురంలోని విశ్వవిద్యాలయం క్యాంపస్ లో ఈ కోర్సు అందుబాటులో ఉందని వివరించారు. అత్యంత విలువైన పారిశ్రామిక శిక్షణను పొందుతూ, ఇంజనీరింగ్ పట్టా పొందగలిగిన ఈ కోర్సు విద్యార్ధులు ఉన్నత స్ధానాలకు చేరుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సమీకృత శిక్షణ బి.ఇ కోర్సులో ప్రవేశం తీసుకునేందుకు 2022, 2023 లలో పాలిటెక్నిక్ ఉత్తీర్ణులైన వారు అర్హులని నాగరాణి స్పష్టం చేసారు. హెచ్ఎల్ మండో ఆనంద్ ఇండియా, అన్నా యూనివర్శిటీ బి.ఇ (ట్రైనింగ్ ఇంటిగ్రేటెడ్) డిగ్రీ ప్రోగ్రామ్ ద్వారా విద్యావ్యవస్థ, పరిశ్రమల నడుమ అంతరాన్ని తగ్గించడంతో పాటు ఆశాజనకమైన కెరీర్ పథానికి మార్గం సుగమం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మరింత సమాచారం, నమోదు వివరాల కోసం https://cfa.annauniv.edu/cfa/ వెబ్ సైట్ ను సందర్శించాలని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ నాగరాణి వివరించారు.

## ప్రజాభాగస్వామ్యంతోనే వ్యాధులకు అడ్డుకట్ట!

**మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు**



నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: ప్రజాభాగస్వామ్యంతోనే కాలానుగుణ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని మలేరియా తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వై వి లక్ష్మణరావు అన్నారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అయ్యవరం, కొత్తగూడెం, దూబచర్ల, గంటావారిగుడెంలో జరుగుతున్న ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నాడాయన పర్యవేక్షించారు. కీటకజనిత ప్రదేశాలను గుర్తించి సిబ్బందికి అవగాహన, క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. డ్రైడే ఫ్రైడే పై అవగాహన కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో జరుగుతున్న తీరుతెన్నులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు గ్రామాల్లో ప్రజారోగ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటిని నియంత్రించ వలసిన ప్రాధాన్యతను ప్రజలలో అవగాహన కల్పించటానికి సిబ్బంది కృషి చేయాలని, దోమల వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై పలు విషయాలను వివరించారు. దోమలు సమాజానికి ప్రథమ శత్రువులు అని వీటిని నియంత్రణ కు డ్రైడే ఫ్రైడే కార్యక్రమము ప్రతి గృహము వద్ద జరగాలని పరిసరాల పరిశుభ్రతను పాటించుట ద్వారా దోమల వ్యాప్తిఅడ్డుకట్టవేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఆరోగ్య కార్యదర్శులు హేమలత, సువర్ణ, సుహాసిని, ఆశా కార్యకర్తలు అనిత, అనురాధ వాలంటీర్లు, శానిటేషన్ కార్యదర్శులు, ఆరోగ్య సహాయకులు కొక్కిరిపాటి సుబ్బారావు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అన్ని సంక్షేమాలు అందించే విధంగా చూడు అని చైర్మన్ గౌస్ మొహిద్దిన్‌కు సూచించిన జగన్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్న వైసిపి సీనియర్ నాయకుడు,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ గౌస్ మొహిద్దిన్ ను సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు A కన్వెన్షన్ లో జరిగిన అప్కాబ్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్.మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో గౌస్ మొహిద్దిన్ తో ఆత్మీయంగా మాట్లాడిన సిఎం జిల్లాలో రాష్ట్రప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పని చేస్తున్న వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కి గౌస్ మొహిద్దిన్ ధన్యవాదాలు తెలిపారు.

# రామచంద్ర రహస్యం ఏమిటో..?



తిరుపతి, ఆగష్టు 4, :పదేళ్ల క్రితం ఆయనకు పెద్దగా నేము ఫేము లేదు. ఓ మధ్యతరగతి కుటుంబరావు. సామాన్యంగా బతికే కామన్‌మేన్. సీన్ కట్ చేస్తే 2019లో పుంగనూరు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. అందరి కంట్లో పడ్డారు. అందరి నోళ్లలో నానారు. తాజాగా భారీ సభ పెట్టి భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భావాన్ని అట్టహాసంగా ప్రకటించారు. ఆయనే రామచంద్ర యాదవ్. అసలు ఎవరీ రామచంద్ర యాదవ్. గల్లీలో పెద్దగా పేరు ప్రతిష్టలు లేకపోయినా ఢిల్లీ లెవెల్లో మాత్రం చక్రం తిప్పుతారట ఈ రామచంద్రుడు. ఈయన తమిళనాడు శశికళకు బినామీ అని, పెద్ద లాబీయిస్టు అని రకరకాల పుకార్లు జనంలో షికార్లు చేస్తూ ఉంటాయి. వాటిలో వాస్తవమెంతో ఎవరికీ తెలియదు. అసలు ఈయన ఏ వ్యాపారాలు చేస్తారో, ఈయనకు ఏయే కంపెనీలు ఉన్నాయో?వాటి అడ్రస్సులు ఎక్కడో ఎవ్వరికి, ఎప్పటికీ తెలియవని చెప్పుకుంటుంటారు. ఈ రామచంద్ర రహస్యం ఏంటో అంతు పట్టక రాజకీయ పార్టీలు కూడా జుట్టు పీక్కుంటున్నాయిట. అంతులేని మిస్టరీగా మిగిలిన ఈయన ఎదుగుదల రహస్యం ఎవరికీ అంతుబట్టడం లేదట.ఒకప్పుడు అతి సామాన్యంగా బతికిన రామచంద్ర యాదవ్ ఇప్పుడు పుంగనూరులో కట్టుకున్న తన గృహ ప్రవేశాన్ని 30 రోజుల పాటు ధూంధాంగా జరిపి అందరిని అవాక్కయ్యేలా చేశారు. ఈ ప్యాలెస్ ప్రారంభోత్సవానికి యోగా గురు రాందేవ్ బాబా కూడా హాజరయ్యారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఇప్పుడు బోడే రామచంద్ర యాదవ్ వర్సెస్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నట్టు పొలిటికల్ ఫైట్ మారింది. వైసీపీలో సీనియర్ మంత్రిగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దాయనగా పేరున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో బీసీ వై అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఢీ అంటే ఢీ అంటున్నాడు. రాజకీయ ఉద్దండుడు పెద్దిరెడ్డితోనే ఫైట్‌కు రెడీ అంటున్నాడు. అనూహ్యంగా ఏపీ పొలిటికల్ స్క్రీన్‌పై ఊడిపడ్డ రామచంద్ర యాదవ్ బ్యాక్‌గ్రౌండ్‌పై ఇప్పుడు చిత్తూరు జిల్లా రాజకీయాల్లో పెద్ద చర్చ రచ్చ జరుగుతున్నాయి. పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం దాసర్ల పల్లె ఆయన సొంత ఊరు. ఉద్యోగాలు వ్యాపారాలతో ఎలాగోలా ఎదిగాడు. నేము ఫేము వచ్చాక రాజకీయ బాట పట్టాడు. 2018 నుంచి సేవా కార్యక్రమాలు ప్రారంభించిన రామచంద్ర?ఆ తర్వాత నెక్స్ట్ లెవెల్ అయిన రాజకీయాల్లో కాలు పెట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పుంగనూరు నుంచి బరిలో దిగిన రామచంద్ర యాదవ్ మంత్రి పెద్దిరెడ్డిని ఢీకొన్నారు. 16 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలైనా మంత్రి రామచంద్రారెడ్డితో వైరాన్ని కొనసాగిస్తూనే వచ్చారు. మంత్రికి పోటీగా పుంగనూరులో పలు కార్యక్రమాలు చేయడం మొదలుపెట్టారు. నేను లోకల్ అంటున్న రామచంద్ర?ఈమధ్య కాలంలో మరింత దూకుడు పెంచారు.గత ఏడాది సెప్టెంబర్ లో ఏకంగా పుంగనూరులో 170 కంపెనీలను ఆహ్వానించి 12 వేలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సన్నాహాలు చేయడంతో పెద్ద వివాదమే నడిచింది. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో మేళా ఆగిపోయింది. తిరిగి డిసెంబర్ లో రైతుభేరి పేరుతో మంత్రి పెద్దిరెడ్డిని టార్గెట్ చేసిన రామచంద్ర యాదవ్ ఏకంగా ఆయన సొంత మండలం సదుంలో కార్యక్రమానికి పిలుపునిచ్చి ఉద్రిక్త పరిస్థితులకు రణం అయ్యారు. సదుంకు వెళ్లకుండా రామచంద్ర యాదవ్ ను పోలీసులు అడ్డుకోవడం, అదే రోజు వైసీపీ కార్యకర్తలు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేయడం సంచలనం రేపింది.ఈ నేపథ్యం లోనే మంత్రి పెద్దిరెడ్డిని టార్గెట్ చేస్తూ తన రాజకీయ కార్యకలాపాలను ఢిల్లీకి మార్చారు రామచంద్ర యాదవ్. పెద్దిరెడ్డిపై ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేసిన రామచంద్ర యాదవ్ ఏకంగా తనకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసి జ+ కేటగిరి సెక్యూరిటీని సాధించుకోగలిగారు. ఈ ఏడాది జనవరి నుంచి వైప్లస్ భద్రత తో మంత్రి పెద్దిరెడ్డిని ఢీకొడుతున్న రామచంద్ర యాదవ్ పుంగనూరులో దూకుడును ప్రదర్శించే ప్రయత్నం చేస్తునే ఉన్నారు. పుంగనూరు ప్రాంతంలో చేపట్టిన మూడు ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసిన రామచంద్ర యాదవ్ వాటి పరిశీలనకు వెళ్లడం కూడా వివాదాస్పదంగా మారింది. పోలీసులు అడ్డుకోవడంతో ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించేందుకు ఏకంగా హెలికాప్టర్ సర్వే చేసి రామచంద్ర యాదవ్..పబ్లిక్‌లో హాట్ టాపిక్‌గా మారారు.ఏపీ రాజకీయాల్లో రామచంద్ర యాదవ్ అనే ఈ రామబాణాన్ని ఎవరు సంధించారో తెలియకపోయినా? మంత్రి పెద్దిరెడ్డి ఏకైక లక్ష్యంగా ఆయన పొలిటికల్ ఫైట్ చేస్తున్నారు. ఆయనపై గల్లీ నుంచి ఢిల్లీ దాకా తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత నెలలో భారత చైతన్య యువజన పార్టీ పెట్టి? ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఉన్న పెద్దిరెడ్డిని ముప్పతిప్పలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈసారి పెద్దిరెడ్డిని ఓడించకపోతే పుంగనూరు ప్యాలెస్ వదిలేసి వెళ్లిపోతానంటూ ఈయన ఛాలెంజ్ కూడా చేశాడని జనం చెవులు కొరుక్కుంటున్నారు. ఈ బీసీవై వ్యూహం ఏంటో, రామచంద్ర యాదవ్ రాజకీయమేంటో పూర్తిగా తెలియాలంటే మరికొన్నాళ్లు వెయిట్ అండ్ వాచ్ అంటున్నారు విశ్లేషకులు.

## ఏపీలో డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్

విజయవాడ, ఆగష్టు 4, : ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్స్ ను మనం క్యారీ చేయక్కర్లేదు. పేపర్ డ్రైవింగ్ లైసెన్సు, పేపర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లకు ప్లాస్టిక్ కార్డులుండవు, అవసరం కూడా లేదు. పేపర్ లెస్ డిజిటల్ డ్రైవింగ్ లైసెన్ లు, డిజిటల్ ఆర్సీ కార్డుల దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ టేక్ అప్ చేసింది. డ్రైవింగ్ లైసెన్స్ లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డులను ప్రింట్ చేసి జారీ చేసే పాత విధానానికి స్వస్తి పలికి దేశంలోనే తొలిసారిగా డిజిటల్ కార్డుల జారీ విధానానికి శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా, ప్రపంచం డిజిటలైజేషన్ నేపథ్యంలో ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కీలక విధాన నిర్ణయం తీసుకుంది. డిజి లాకర్ తో పాటు ఎం- పరివాహన్ అప్లికేషన్ లో ఇవి అందుబాటులో ఉంటాయి.సాధారణంగా రవాణా శాఖ దరఖాస్తు చేసుకున్న వారికి, ప్రింటింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డులను సరఫరా చేస్తుంది. ఇందుకోసం దరఖాస్తుతో పాటు ఒక్కో డ్రైవింగ్ లైసెన్స్, లేక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డుకు 200 రూపాయలు ఫీజు, 35 రూపాయల పోస్టల్ చార్జీలు వసూలు చేస్తోంది. శుక్రవారం నుంచి రవాణా శాఖ ఈ పాత విధానానికి ముగింపు పలికనుంది. మరోవైపు ఆ కార్డ్ ల కొరత వచ్చి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న 25 లక్షలకు పైగా డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డుల ప్రింటింగ్ జారీ చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవలే 33.39 రూపాయల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఇక శనివారం నుంచి డిజిటల్ డ్రైవింగ్ లైసెన్సు, డిజిటల్ ఆర్సీ కార్డుల విధానం అమల్లోకి రానున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ప్రకటించారు. ఇక నుంచి దరఖాస్తుతో కార్డు కోసం 200, పోస్టల్ చార్జీలకు 35 రూపాయలు వసూలు చేయరు.డిజి లాకర్ లేదా ఎం-పరివాహన్ అనే మొబైల్ అప్లికేషన్స్ లో వీటిని అందుబాటులో ఉంచుతున్నట్లు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్ లు డిజిటల్ ఆర్సి కార్డులో జారి విధానం వాహనదారులకు సౌలభ్యంగా ఉంటుందని వారి నుంచి కార్డుల కోసం ఫీజులు కూడా వసూలు చేయమని అవసరమైన అన్ని కార్డులు డిజిలాకర్ విధానంలో మొబైల్ ఫోన్లో అందుబాటులో ఉంచుకుంటే సరిపోతుందని రాష్ట్ర రవాణా శాఖ భావిస్తోంది.తాజాగా రవాణా శాఖ లో తీసుకొచ్చిన డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్ లు, డిజిటల్ ఆర్సీ కార్డుల జారీ విధానం వాహనదారులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఎం కే సిన్హా, దరఖాస్తు దారుల నుంచి కార్డుల కోసం ఫీజులు కూడా వసూలు చేయం అన్న సిన్హా అవసరమైన అన్ని కార్డులు డిజిలాకర్ విధానంలో మొబైల్ ఫోన్లో అందుబాటులో ఉంచుకుంటే చాలన్నారు.

# కనీస ఫీజు 43 వేలు

విజయవాడ, ఆగష్టు 4, :రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో కనీస ఫీజును రూ.43 వేలుగా నిర్ణయిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే అంతకన్నా ఎక్కువ ఫీజులను నిర్ణయించిన కాలేజీలు మరో 10 శాతం ఫీజు పెంచుకోవడానికి హైకోర్టు వీలు కల్పించింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యాశాఖ, ఫీజుల నియంత్రణ కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. ఫీజుల ఖరారుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌తోపాటు తదితరులు దాఖలు చేసిన వ్యాజ్యాలను కోర్టు విచారించింది. కోర్టు ప్రతిపాదించిన రుసుములపై తమకు అభ్యంతరం లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు తెలపడంతో న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను ప్రభుత్వం సవరించింది.జినీరింగ్ కౌన్సిలింగ్‌లో భాగంగా జూలై 24 నుంచి ఆగస్ట్ మూడో తేదీ వరకూ ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. ఆగస్ట్ మూడు నుంచి కళాశాలల ఎంపిక కోసం వెబ్ అప్షన్ల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే వెబ్ అప్షన్లను ఆగస్ట్ 7 వతేదీ నుంచి ఎంపిక చేసుకునేలా వాయిదా వేశారు. అటు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం ఆగస్ట్ ఆరో తేదీ వరకూ పొడిగించారు. వెబ్ అప్షన్ల ప్రక్రియ వాయిదా పడటంతో సీట్ల కేటాయింపు, కళాశాలల మార్చుకునే తేదీలు కూడా మారనున్నాయి. ఆగస్ట్ 16 నుంచి ప్రారంభం కావలసిన ఇంజినీరింగ్ తరగతులు కూడా వాయిదా పడనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉన్నతవిద్యా మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలకు మూడేళ్లకోసారి ఫీజులను నిర్ధారిస్తుంది ప్రభుత్వం. అయితే ఈసారి ఫీజులు పెంపుపై కొన్ని కాలేజీల యాజమాన్యాలు హై కోర్టును ఆశ్రయించాయి.కేసు విచారణ పూర్తయితే గానీ ఫీజులపై ఒక స్పష్టత వచ్చే అవకాశం లేదు. కోర్టు సూచన ప్రకారం కొత్త ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. ఫీజులు ఫిక్స్ అయితేనే విద్యార్థులు తమకు అనుకూలంగా ఉన్న కాలేజీలు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కౌన్సెలింగ్ వాయిదా వేశారు అధికారులు.

## కోస్తా, రాయలసీమల్లో టీడీపీ హోరు

ఒంగోలు, ఆగష్టు 4, : పులివెందులలో చంద్రబాబు, వినుకొండలో లోకేష్.. ఉత్తరాంధ్రలో బస్సు యాత్ర.. మరో జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం ఇలా రాష్ట్రంలో ఏ మూల చూసినా టీడీపీ కార్యక్రమాలే జరుగుతున్నాయా అన్నంతగా తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి వెళ్తోంది. ఒక దాని తర్వాత ఒకటి కాకుండా.. ఒకటి కొనసాగుతూండాగనే మరో ప్రచార కార్యక్రమం ప్లాన్ చేసుకున్నారు. ఎక్కడా గందరగోళం లేకుండా నేతలంతా ఏదో ఓ కార్యక్రమంలో బిజీ అయ్యేలా ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూడటంతో.. టీడీపీ మాత్రమే సీరియస్‌గా రాజకీయాలు చేస్తోందా అన్న అభిప్రాయం కల్పించేలా చేస్తున్నారు. ప్రాజెక్టుల పర్యటనకు చంద్రబాబు రాయలసీమలో పర్యటిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా పరిస్థితుల్ని బేరీజు వేసుకుని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయడం.. అభ్యర్థులపై స్పష్టత ఇవ్వడం వంటివి చేస్తున్నారు. అదే సమయంలో రాజకీయ ప్రాజెక్టులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేసిందని.. దీని వల్ల.. రైతులు.. రైతు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. నంది కొట్కూరు, పులివెందుల వంటి చోట్ల చంద్రబాబు పర్యటనకు వచ్చిన జన స్పందన టీడీపీ నేతల్ని ఆశ్చర్య పరుస్తోంది. కొద్ది రోజుల కిందటే లోకేష్ రాయలసీమలో పాదయాత్ర చేశారు. ఇప్పుడు చంద్రబాబు ఆ జోష్ ను కంటిన్యూ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఊహించని ప్రజాదరణతో సాగుతోంది. పార్టీ నేతలు లోకేష్ పాదయాత్రను సీరియస్ గా తీసుకున్నారు. నిజానికి లోకేష్ పార్టీ అధ్యక్షుడు కాదు.. సీఎం అభ్యర్థి కాదు. అయినా సరే.. ఆయన పాదయాత్రకు ఈ రేంజ్ లో స్పందన రావడం టీడీపీ నేతల్ని సైతం ఆశ్చర్య పరుస్తోంది. లోకేష్ లోతైనా సబ్జెక్ట్ నుంచి చూడకుండా మాట్లాడుతున్నారు. అందరికీ వివరణ ఇస్తున్నారు. ఆయన కు విషయ పరిజ్ఞానం సామాన్యులను ఆశ్చర్య పరుస్తోంది. కాలానికి తగ్గట్లుగా మారే నాయకుడ్ని చూస్తున్నారు. వైసీపీ నేతలకు మాటలతో సమాధానం ఇస్తున్నారు. రాజకీయ వ్యూహాల ప్రకారం స్పందిస్తున్నారు. ఈ ఆరు నెలల్లో ? ఓటర్లు ఓట్లేసిన మూడు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో భారీ విజయం సాధించారు. ఆ ఉత్సాహంతో.. యువగళం మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికి వినుకొండ చేరుకున్నారు. మరో వైపు తెలుగుదేశం పార్టీ మహానాడులో మినీ మేనిఫెస్టోను ప్రకటించింది. ఆ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లందుకు భవిష్యత్ గ్యారెంటీ పేరుతో బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో చురుగ్గా పర్యటిస్తున్నారు. మహాశక్తి పేరుతో మహిళలకు ప్రత్యేకమైన పథకాలను ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పార్టీ ఏది రోడ్ల మీద ఉందంటే?.. ఎదురుగా టీడీపీనే కనిపిస్తోంది. అధికార పార్టీ వైసీపీ.. జగన్ జిల్లాల పర్యటనలు, గడప గడపకు మన ప్రభుత్వం వంటివిచేపడుతున్నారు. జనసేన పార్టీ పవన్ కల్యాణ్ బయటకు వచ్చినప్పుడే సందడి ఉంటోంది. ఈ క్రమంలో చూస్తే.. టీడీపీ.. ఇప్పటికే ప్రచారంలో డామినేట్ చేస్తోందని అనుకోవచ్చు.

# భీమిలిలో వేగవంతంగా అభివృద్ధి పనులు



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 4 :- జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విశాఖ జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు వద్దకు చేర్చడంలో అధికారులు క్రియాశీల క పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. డిసెంబర్ నాటికి రీసర్వే పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భీమిలి నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య , జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని టీటీడీ అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి తో కలిసి నిర్వహించారు. వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ మంత్రి విడదల రజిని సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా రెవెన్యూ, జివిఎంసి , నాడు -నేడు , ప్రాధాన్యతా భవనాలు, గడప గడపకు మన ప్రభుత్వం , పంచాయతీ రాజ్ తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జునభీమిలి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి విడదల రజని మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లో జీవో నెం.388 ద్వారా 3010 అభ్యంతరం లేని ఆక్రమణలకు కన్వేయన్స్ డీడ్ పొందుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 1957 మందికి కన్వేయన్సు డీడ్ పూర్తి చేశామన్నారు. సింహాచల బి ఆర్ టి ఎస్ పనుల్లో భాగంగా మొదటి దశ గోశాల నుంచి తొలి పావాంచా వరకు పనులు త్వరలోనే ప్రారంభించినట్లు తెలిపారు. మధురవాడలో ఆగస్టు చివరి నాటికి ఆరు చోట్ల రోడ్ల వెడల్పు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలన్నారు. బోయవీధి, వేములవలస, కోరాడ, ఐనాడ , మజ్జివలస , లక్ష్మీపురం లలో ఇండ్ల పట్టాలు కొరకు , పలు చోట్ల భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో గల జాతీయ రహదారి సమస్యల పట్ల చర్చించారు. టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఘాట్ రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని అన్నారు. జగనన్న కాలనీలో ఇండ్లు పొందిన లబ్ధిదారు ఎవరైనా చనిపోయినట్లయితే వారి వారసులకు ఇండ్ల స్థలం అందజేయాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. భీమిలి నియోజకవర్గం రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గమని , దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు. భీమిలిలో గొస్తని నదిపై బ్రిడ్జి పనులు చేపట్టాలని అన్నారు . అదేవిధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలం సిద్ధంగా ఉందని నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు . అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఘాట్ రోడ్ పనులు చేపట్టాలని టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రోడ్ల పనులు తిరిగి ప్రారంభించాలని అన్నారు. చంద్రంపాలెం హైస్కూల్ దగ్గర ప్రమాదాలు నివారణకు పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు . జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 19 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. నాడు-నేడు పనుల ద్వారా భీమిలి నియోజకవర్గం లో 8 పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. 3 పట్టణ ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు , కార్పొరేటర్లు తమ సమస్యలను వివరించారు . నవరత్నాలలో భాగంగా స్థలాలు పంపిణీ, పలు చోట్ల జాతీయ రహదారిపై నీటి నిలువ సమస్యలు, వేములవలస వద్ద రోడ్డుపై నీటి నిలువ ఇబ్బందులు, పూల మార్కెట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జే సుభద్ర, జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, జి వి ఎమ్ సి కమిషనర్ సాయి కాంత్ వర్మ , భీమిలి నియోజక వర్గం నుండి పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా, వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం: మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు



వేటపాలెం, ఆగష్టు 04, ప్రజా పాలన : ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా, వైసిపి ప్రభుత్వం వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ కార్య క్రమం చేపట్టిందని, ప్రజా సంక్షే మంతో పాటు, ప్రజారోగ్యం పట్ల కూడా, ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నార ని, వారి ఆశయాలకనుగుణం గా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు చేస్తున్న విశేష కృషి ప్రశంసనీయమని, అక్కాయి పాలెం మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామా రావు అన్నారు. వేటపాలెం మండలం, అక్కాయిపాలెం గ్రామ సచివాల యం పరిధిలోని, అంగన్వాడి సెంటర్స్ కోడ్ నెంబ ర్ 60, 61 కేంద్రాలలో, నిర్వ హించిన వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ, టి. హెచ్.ఆర్ పంపిణీ కార్యక్రమా నికి, మాజీ సర్పంచ్ రామారా వు ముఖ్య అతిథిగా హాజర య్యారు. బియ్యం, కంది పప్పు, నూనె, గుడ్లు, తదితర ఆరు రకాల పోషకాలు ఉన్న వై.ఎ స్.ఆర్.కిట్లను, గర్భవతులకు, బాలింతలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, చీరాల ఎమ్మెల్యే బలరామ్ ఆదేశానుసారం, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ సూచనల మేరకు, ప్రజారోగ్యమే లక్ష్యంగా, సంపూ ర్ణ పోషణ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, మాజీ సర్పం చ్,సచివాలయ కన్వీనర్ రామా రావు తెలిపారు. కార్యక్రమంలో అక్కాయిపాలెం మాజీసర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు తో పాటు, మహిళా పోలీస్ అనిత,అంగన్ వాడి టీచర్లు తులసమ్మ, నాగ లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాయి బ్రహ్మణులను కించపరుస్తుంటే కార్పొరేషన్ ఛైర్మన్ ఎందుకు ఖండిచడం లేదు: నాయీ బ్రహ్మణ సవిత సమాజం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి



గుడివాడ : ఇటివల ప్రభుత్వం జీవో నెంబర్ 50ను అములోకి తీసుకు వచ్చినప్పటికి నాయి బ్రహ్మణులను కించపర్చడం తగ్గలేదన్నారు. అధికారపార్టీ పదవులు తీసుకున్న కార్పొరేషన్ చైర్మన్ యానదయా ఎందుకు ఈ విషయంలో పట్టించుకోవడం లేదని నాయీ బ్రహ్మణ సవిత సమాజం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి కోటి విమర్శించారు. శుక్రవారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో శ్రీసాయి నాయీ బ్రహ్మణ సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు విక్కుర్తి పోతురాజుతో కలసి దేవరపల్లి కోటి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత నాయి బ్రహ్మణులను కులం పేరుతో దూషించడం పేరిగిందన్నారు. మెన్న వైకాపా చెందిన అనికుమార్, తొపుదర్థి సోదరులు, నేడు జెసి ప్రభకరరెడ్డిలు సైతం కులం పేరుతో దూషిచండం భాదకరమన్నారు. నాయి బ్రహ్మణుల కోసం త్యాగాలు చేస్తామాన చెప్పిన కార్పొరేషన్ చైర్మన్ యానదయా ఎందుకు మినకుండిపోయారన్నారు. నాయి బ్రహ్మణులను కులం పేరుతో దూషించిన ప్రభకారరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## "జర్నలిజం - సాహిత్యం - సమాజం" అంశంపై వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్ర

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగష్టు : సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (05-08-2023)న , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ల రాఘవేంద్ర ప్రత్యేక ప్రసంగం ఇవ్వనున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "జర్నలిజం - సాహిత్యం - సమాజం" అనే అంశం పై శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఆకెళ్ల రాఘవేంద్ర ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే రోజు "వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి - జర్నలిజం పాత్ర " అంశంపై రాయలసీమ ఉద్యమ నాయకులు భూమన్ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ శ్రీ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ సెక్రటరీ బాలగంగాధర్ తిలక్, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అడోటేరియం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అడోటేరియం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక సందర్భంగా భీమ్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, అలాగే ఆదోని డివిజన్ లో కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆరంజ్ రెడ్డి అలాగే ఆస్పరి వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ రాజ్ గోపాల్ రెడ్డి సహాయ కార్యదర్శి రామలింగ రెడ్డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ వారు అందురూ మాట్లాడుతూ. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈరోజు రాష్ట్రంలో నిరుద్యోగ అభివృద్ధి చాలా ఎక్కువ అయిపోతుంది అలాగే రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు లేక సరైన విద్య ఉపాధి అవకాశాలు లేక ప్రజలు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు మన ప్రాంతంలో పరిశ్రమలు లేక ఎంతో మంది ప్రజలు వలసలకు పోతూ అలాగే విద్యార్థులను కూడా వలసలకు తీసుకు వెళుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది కాబట్టి అలాగే పెండింగ్లో ఉన్నటువంటి ప్రాజెక్టులు పూర్తి చేసి రాయలసీమకు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నాము రాష్ట్రంలో ప్రజా సమస్యలకు అలాగే రాయలసీమ ప్రాంతం అభివృద్ధి కోసం విద్యార్థులను అంత రానున్న రోజుల్లో ఐక్యమత్యం చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ సంగం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతాం.. రాయలసీమ ప్రాంతానికి 10,000 కోట్లు కేటాయించాలి అలాగే సరైన విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము... డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ మండల అధ్యక్షుడు ప్రదీప్ సాయి తరుణ్ తేజ్ విక్రమ్ మల్లప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

## రైతును రాజును చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి



చీరాల, ఆగష్టు 04, ప్రజా పాలన :రైతును రాజును చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశ లోనే ముఖ్యమంత్రి జగన్, జగన్ ఆశయాలకనుగుణంగా చీరాల ఎమ్మెల్యే కరణం.బల రామకృష్ణమూర్తి, వైసిపి చీరాల ఇంచార్జి కరణం.వెంకటేష్ లు చేస్తున్న కృషిప్రశంసనీయమని, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండలం, బుర్ల వారి పాలెం పంచాయతీ ఆర్.బి.కె. సెంటర్ నందు, జరి గిన గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిధిగా సలహా మండలి ఛైర్మన్ రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమణా రెడ్డి మాట్లాడు తూ, ఈ సమావేశంలో చీరాల డివిజన్ ఏ.డి.ఏ.ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ, రైతులు ఏ ఏ పంటలు వేస్తారో, తదితర వివరాలతో పాటు, పంటల నమోదు గురించి, ఆర్బికే ద్వారా రైతులకు, ఎన్ని టన్నుల ఎరువులు అవసరమవుతా యో, వాటిని నిల్వ చేయుటకు గోడౌన్ వసతులు, తదితర అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఏ.ఓ.సుమతి, చీరాల వ్యవ సాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, మండల సభ్యులు గవిని యానాది రావు, బోయిన స్వాములు, మల్లవరపు యేసు రత్నం, రైతులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట ఆగస్ట్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 396 రోజులుగా అన్నా క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తూ వస్తున్నారు అదే క్రమంలో శుక్రవారం రోజు కూడా అన్నదానాన్ని కొన సాగించారు షేక్ ముంతాజ్ బేగం పేరున వారి తమ్ము డు గారైన షేక్ అల్తాఫ్ మోహిద్దీన్ ఎస్.కె మొహి ద్దీన్ అల్తాఫ్ గార్డెన్ అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పా టు చేసినారుఈ కార్యక్రమంలో గెల్ల వైకుంతేశ్వరరావు, దేవులపల్లి రామస్వామి, షేక్ షరీఫ్,షేక్ అక్బర్, కూరపాటి బాలకృష్ణ, హరి, గౌస్ మరియు ఎస్ ఎల్ టి స్టాఫ్ మహంకాళి సుధాకర్, వేణు, షేక్ నాగుల మీ ర, సైదా తదితరులు పాల్గొన్నారు

## ఉచిత అన్నదానానికి బియ్యం బస్తాలను వితరణ ఇచ్చిన బంగారు వెండి నగల వర్తక వ్యాపారులు



జగ్గయ్యపేట ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి:మహా నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖ ర్ రెడ్డి ఆశయాల స్పూర్తితో పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను నిరంతరం జరిగే విధంగా ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి వెండి,బంగారం,నగల వర్తక సంఘం జ గ్గయ్యపేట వారు తమవంతుగా 2.5 క్వింటాల బి య్యం మరియు షేక్ జాఫర్ 500 లీ.గల నీటి ట్యాంక్ ను రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి వితరణగా అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలి..: ఏ పి ఎం ర్ పి యస్



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర అధ్యక్షుడు పేరు పోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ ల ఎదుట నిరసన కార్యక్రమంలో భాగంగా కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాది పోగు నవీన్ మాదిగ నాయకత్వంలో భారీ ఎత్తున నిరసన ధర్నా చేయడం జరిగినది ధర్నా అనంతరం నవీన్ మాదిగ మాట్లాడుతూ రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని, అన్ని రాజకీయ పార్టీలు రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు 21యొకఅసెంబ్లీ,4 పార్లమెంటు స్థానాలు కేటాయించాలని, విజయవాడ స్వరాజ మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం పక్కన బాబు జగజీవన్ రామ్ గారి విగ్రహాన్ని పెట్టాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ ని వేరు చేసిన విధంగానే ఎస్సీ కమిషన్ ను వేరుచేసి మాదిగ కమిషన్ ఏర్పాటు చేయాలని, కురుక్షేత్ర సభలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, మాదిగ కార్పొరేషన్ కి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం డిఆర్ఓ గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ జిల్లా నాయకులు విజయ్ కుమార్ ,టైలర్ రాముడు, చంటి, యువ నాయకులు వినోద్,ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు జయరాజు, నాగేష్, నేపాల్, మధు, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## రొంపిచర్ల మండలం సొసైటీ అధ్యక్షునిగా మేడికొండ వీరారెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. రూరల్ ఆగస్టు 4 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజవర్గం: రొంపిచర్ల మండలం నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షుడుగా మేడికొండ వీరారెడ్డి . శుక్రవారం గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మేడికొండ వీరారెడ్డి . ఈ కార్యక్రమంలో కురుకుంట్ల శ్రీనివాస రెడ్డి , చక్రా రెడ్డి , రమణారెడ్డి , మల్లికార్జున్ రెడ్డి , మేడికుందు రవి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సాగర తీరంలో వంగపండు మూడవ వర్ధంతి కార్యక్రమం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా గాయకుడు వంగపండు ప్రసాద్ రావు మూడవ వర్ధంతి కార్యక్రమం విశాఖ సాగర తీరంలో ఘనంగా జరిగింది. ఆర్కే బీచ్ పోలీస్ మెస్ వద్ద గల ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగపండు ప్రసాదరావు మరణించి మూడు సంవత్సరాలు అయినప్పటికీ వారి పాటలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. పేదలు పేదరికం నుంచి బయటపడాలని అనేక జానపద పాటలు రచించి, చైతన్యం తీసుకు వచ్చిన వ్యక్తి వంగపండు ప్రసాదరావు అని కొనియాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేసిన వ్యక్తి వంగపండు ప్రసాదరావు అని గుర్తు చేస్తూ స్టీల్ ప్లాంట్ పరిశ్రమను కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమంలోకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని కోరారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థలనే కొనసాగాలని డిమాండ్ చేశారు.

## ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుపోయాడు.. 3 గంటలసేపు నరకం, ఆ తర్వాత!



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : కర్నూలు జిల్లాలో ఓ యువకుడు మేక పిల్ల కోసం వెళ్లి అనుకోని ప్రమాదంలో పడ్డాడు. స్థానికుల సాయంతో సురక్షితంగా బయటపడ్డాడు. ఎరక్కపోయి, ఇరుక్కుపోవడం అంటే ఇదేనేమో. పాపం మేకను వెతకడానికి వెళ్లిన యువకుడు ఊహించని ప్రమాదంలో పడ్డాడు. కొద్దిసేపు నరకయాతను అనుభవించాడు. వెంటనే రంగంలోకి దిగిన స్థానికులు యువకుడ్ని రక్షించారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లి కోటలో మేకలను మేపడానికి రాజేష్ అనే యువకుడు వెళ్లాడు. ఇంతలో మేక పిల్ల తప్పిపోవడంతో వెతకడానికి రాజేష్ సాయంత్రం కొండపైకి వెళ్లాడు. ఈ క్రమంలో అతడి కాలు జారి రెండు పెద్ద బండరాళ్ల మధ్య ఇరుక్కుపోయాడు. రాజేష్ తాను రెండు బండరాళ్ల మధ్య ఇరుక్కుపోయిన సమాచారాన్ని స్థానికులు ఎలా తెలియాలో అర్థంకాలేధు రాజేష్ అతి కష్టం మీద తన జేబులో ఉన్న మొబైల్‌ను తీసి స్థానికులకు ఫోన్ చేశాడు. వెంటనే స్థానికులు కొండపైకి వెళ్లి తాడు సహాయంతో యువకుడు రాజేష్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నించారు.. కానీ సాధ్యపడలేదు. మూడు గంటల పాటు రాజేష్ రెండు బండల మధ్య ఇరుక్కుని నరకం అనుభవించాడు. స్థానికులు అతి కష్టం మీద రాజేష్‌ను బయటకు తీశారు. ఒకవేళ రాజేష్ దగ్గర మొబైల్ లేకపోతే పరిస్థితి ఎలా ఉండేదోనని స్థానికులు చర్చించుకున్నారు. తనను బయటకు తీసేందుకు సాయపడిన స్థానికులకు రాజేష్ ధన్యవాదాలు తెలిపాడు.

## యువగళం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జూలకంటి



కారంపూడి.. ఆగస్ట్04.. .ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని 6వ తారీకు నుంచి యువగలం పాదయాత్ర రూట్ మ్యాప్ ను మరియు బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు ఇస్తున్న మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

## 3వ రోజు కొనసాగిన రాజన్న ఉచిత భోజనం



జగ్గయ్యపేట ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి:దివంగ త మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనస భ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గ వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిరంతరం జరిగే విధంగా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంశు క్రవారంమూడవరోజుకొనసాగింది.నియోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణాని కివచ్చినవిద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారస్తులు,వివిధ వృత్తులకు చెందినవారు పట్టణానికి చెందిన నిరు పేదలు,అనాధ వృద్ధులు,నిరాశ్రయులు 700 మందికి పైగా శుక్రవారం రాజన్న ఉ చిత భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షు లు ఆకుల శ్రీకాంత్ బాజీ,యువజన విభాగం అధ్యక్షు లు ఆవాల భవాని ప్రసాద్,కౌన్సిలర్లు వట్టెం మనోహ ర్,గింజుపల్లి వెంకటరామయ్య,ప్రభుత్వ హాస్పిటల్ అ భివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, కాసర్ల బా లస్వామి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే పేదల అభ్యున్నతి

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 60 వ డివిజన్ 265వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ డివిజన్ ఇంఛార్జి బెవర నారాయణ, డివిజన్ అధ్యక్షులు బత్తుల దుర్గారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. వాంబే కాలనీ సీ బ్లాక్ లో విస్తృతంగా పర్యటించి 288 గడపలను సందర్శించారు. ప్రతి ఇంటిని సందర్శించి సంక్షేమ పథకాల బుక్ లెట్లను అందజేశారు. అధికారంలోకి రాకమునుపు ఏవైతే హామీలు ఇచ్చారో వాటన్నిటినీ ఒక వరుస క్రమంలో నవరత్నాల పేరుతో సీఎం వైఎస్ జగన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని మల్లాది విష్ణు అన్నారు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళుగా సమానంగా అమలుపరుస్తున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తున చేపడుతున్న కార్యక్రమాలు ఏ విధంగా ప్రజలకు చేరువయ్యాయో తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో కలసి ప్రతి ఇంటికి వెళ్లడం ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులను జల్లెడ పట్టేందుకు వీలవుతోందన్నారు. ఎవరికైనా టెక్నికల్ సమస్యల వల్ల సంక్షేమం అందకపోతే అక్కడికక్కడే పరిష్కరించుకునేందుకు ఒక వేదిక లాగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో సాధించిన ప్రగతిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల ముందు ఉంచుతామని తెలియజేశారు. అసమర్థులు సమర్థ పాలకులు ఎవరో ప్రజలు గమనిస్తున్నారని 2024లో మరోసారి టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. లినగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గూర్చి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి గూర్చి మాట్లాడే నైతిక అర్హత బోండా ఉమాకి ఏమాత్రం లేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గోడును పట్టించుకోని బోండా ఉమా ఇప్పుడొచ్చి అంతా తానే చేశానంటూ డప్పాలు కొట్టుకుంటుంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఐదేళ్లు మొద్దు నిద్ర పోయి ఎలక్షన్ కోడ్ ను టీడీపీ నేతలు సాకుగా చెప్పడం సిగ్గుచేటన్నారు. ధైర్యముంటే ఎవరి హయాంలో పేదలకు ఎక్కువ మేలు చేకూరిందో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఈ(యూజీడీ %ఉ% వాటర్ సప్లై) రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు ఎండి ఇస్మాయిల్, ఎస్.డి.బాబు, పఠాన్ నాగుర్, షేర్ అలీ, షేక్ ఫాతిమా, కోడూరు గోపి, సిరిశెట్టి రాజా, ఉమా, సౌజన్య, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బొద్దుకూరి ధనరాజ్ శ్యామసుందరి నేతృత్వంలో ప్రైమరీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ.



బాపట్ల జిల్లా ప్రజా పాలన 4 : JCNMM సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం ప్రైరీమారి ప్రాథమిక పాఠశాల. విద్యార్థులకు పలకలు పుస్తకాలు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జమ్ములపాలెం వెటర్నరీ డాక్టర్ ఎస్.సాహిత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . 1) విద్య ప్రతి యెక్కరికి అవసరమైనది. మనం నేర్చుకున్న విద్యను ఎవరు దొంగలించలేరు.విద్య వలన కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి.విద్య వలన క్రమశిక్షణ విలువలు నేర్పబడతాయి .ప్రతి ఒక్కరికి మొదటి గురువు వాళ్ళని కన్న తల్లిదండ్రులు అవుతారు .బడి ఈడు పిల్లలను బడి లో చేర్పించేలా పిల్లలను తల్లిదండ్రులు తిచ్చి దిద్దాలి అని ఆమే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు . సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జే సి ఎన్ ఎమ్ ఎమ్.సర్వీస్ సొసైటీ వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీని ఇచ్చారు. చదువుతూనే భవిష్యత్తు ఉంటుందన్నారు. పుస్తకం లేక ఏ ఒక్కరి చదువు ఆగిపోరాదని అన్నారు .కావున విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందించడంలో దాతలు బాపట్ల జిల్లా ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ బొద్దుకూరి దానరాజ్. శ్యామసుందరి. చేస్తున్న సహకారం.అభినందనీయమన్నారు.. ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించాలని ఆకాంక్షించారు. బొద్దుకురి ధనరాజు కుటుంబనికి జె సి ఎన్ ఎమ్ ఎమ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కన్నెగంటి. జాన్ వెస్లీ సొసైటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయురాలు జోగి శ్యామసుందరి, వెట్నరి అసిస్టెంట్. కటికల రాహుల్.విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ విజేతగా తంగెళ్ళముడి సాయికుమార్



విజయవాడ:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్ విజేతగా సాయికుమార్ తంగెళ్ళముడి నిలిచారు. టెన్పిన్ బౌలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(టిబిఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 1నుంచి 3వ తేదీ వరకు మహాత్మాగాంధీ రోడ్డులోని లైఫ్‌స్టైల్ భవనంలోని స్మాష్ బౌలింగ్ యాలీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్-2023 ఫైనల్స్‌లో సాయికుమార్ తంగెళ్ళముడి రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సునాయాసంగా గెలుచుకున్నారు. 2 గేమ్‌ల టోటల్ పిన్‌ఫాల్‌పై ఆడిన ఫైనల్స్‌లో టాప్ సీడ్ అబ్దుల్ ముజీబ్‌పై రెండవ స్థానంలో ఉన్న సాయికుమార్ తంగెళ్ళముడి 36 పిన్‌లకి ఆధిక్యం సాధించి రాష్ట్ర ఛాంపియన్‌షిప్-2023ని గెలుచుకున్నారు. అంతకుముందు రోజు జరిగిన స్టెప్‌లాడర్ మ్యాచ్ 1లో 4వ స్థానంలో గౌతమ్ 3వ స్థానంలో ఉన్న పవన్‌పై 21 పిన్స్ తేడాతో విజయం సాధించారు. అనంతరం 2వ మ్యాచ్‌లో 3వ స్థానంలో ఉన్న గౌతమ్‌పై 2వ స్థానంలో ఉన్న సాయికుమార్ తంగెళ్ళముడి 4 పిన్‌ల స్వల్ప తేడాతో గెలిచారు. అలాగే టాప్ సీడ్ అబ్దుల్ ముజీబ్‌తో ఆడేందుకు ఫైనల్స్‌కు వెళ్ళి ఆయనపై విజయం సాధించారు. ఏడాది పాటు జరిగిన టోర్నీల్లో బౌలర్లు సాధించిన పాయింట్ల ఆధారంగా రాష్ట్ర జట్టును ఎంపిక చేయనున్నారు. ఎంపికైన జట్టు ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుండి బెంగళూరులో జరిగే 32వ జాతీయ టెన్పిన్ బౌలింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. ప్రత్యేక బహుమతుల్లో భాగంగా రెండు ట్రోఫీలను అబ్దుల్ ముజీబ్ సునాయసంగా కైవసం చేసుకున్నారు.

## వేశపోగు మెమోరియల్ చర్చి సేవలు అభినందనీయమం:2టౌన్ సిఐ తులసిధర్



గుడివాడ : పేదలకు వేశపోగు మెమోరియల్ చర్చి అనేక సేవలు కార్యక్రమాలు చేస్తు అదుకోవడం అభినందనీయమాని 2టౌన్ సిఐ తులసీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్‌రాయ్, రేవ. వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో చిన్నారులకు అవసరమైన నిత్యవసర వస్తువులను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టూటౌన్ సిఐ తులసీధర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవలంటే విద్య ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలందరిని ఉన్నత చదువులు చదివించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె), సంఘస్తులు, జాక్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



విజయవాడ ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి నగరం లో ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరు ణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికా రు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేని ఎమ్మె ల్సీనిఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు .

## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో మెము రైళ్లలో మెరుగైన సౌకర్యాలతో కూడిన బోగీల ఏర్పాటు



న్యూఢిల్లీ. ఆగస్టు 4 (ప్రజా పాలన ప్రతినిధి)ప్రస్తుతం ఉన్న పలు మెము (మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్ ) రైళ్లలోని బోగీల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా సీటింగ్ విభాగాన్ని వెరుగుపరుస్తూ, టాయిలెట్లుతో కూడిన కొత్త బోగీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు రైల్వే శాఖ ఈరోజు ఉత్వర్వులను జారీ చేసింది. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలోని బోగిలను వెరుగుపరుస్తూ.. సౌకర్యాలతో కూడిన బోగీలను ఈ నెల 5వ తారీఖు నుండి అందుబాటులోకి తెస్తున్నట్లు రైల్వే శాఖ పేర్కొంది.

మార్పులు చేస్తున్న మెము రైళ్లు వివరాలు

విజయవాడ- గుంటూరు (07783)
గుంటూరు- మాచర్ల (07779)
మాచర్ల - నడికుడి (07580)
నడికుడి - మాచర్ల (07579)
మాచర్ల -గుంటూరు (07780)
గుంటూరు- విజయవాడ(07788)

మెరుగైన సౌకర్యాలతో కూడిన బోగీలతో ఈ రైళ్లు అందుబాటులోకి వస్తాయి.

మెము రైళ్లలో కనీస సదుపాయాలు అంటే.. టాయిలెట్లు లేక సీటింగ్ సిస్టమ్ అంతగా బాగోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికుల నుండి అనేక మార్లు వచ్చిన విన్నపాల మేరకు స్పందించిన శ్రీకృష్ణదేవరాయలు ఈ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైల్వే అధికారులకు అనేక మార్లు లేఖలు రాయటంతో పాటుగా ప్రత్యక్షంగా వెళ్లి విన్నవించారు. ఇటీవల ఈ సమస్యలపై దృష్టి సారిస్తున్నామని రైల్వే శాఖ తెలిపింది. నేడు ఈ సమస్యను పరిష్కరించడం పట్ల ఎంపీ హర్షం వ్యక్తం చేస్తూ.. అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పోరాటాలే సిపిఎం బలం టిడిపి తప్పుడు ప్రకటనకు ఖండన



నందిగామ ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం ని రంతరం ఉద్యమాలు చేయటంలో ముందంజలో ఉం దని సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గో పాల్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖా సిం,వి .రవి శేఖర్ లు ఒక ప్రకటనలో తెలిపారుశుక్ర వారం సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ డివిఆర్ కాలనీ 18 వ వార్డులో గురువారం రాత్రి 30 కుటుంబాలు వారు సిపిఎం నుండి తెలుగుదేశం పా ర్టీలోకి చేరారని మాజీ శాసనసభ్యురాలు ప్రకటన చే యటం హాస్యాస్పదంగా ఉందన్నారు.మీ హయాంలో ఇళ్లు తొలగించడానికి ప్రయత్నం చేశారన్నారు2018 -19లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జి ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం పేరుతో డివిఆర్ కాలనీ 18 వ వార్డులో ఇళ్ళను కూల్చటానికి అప్పుడు శాసనసభ్య రాలుగా ఉ న్న సౌమ్య ఆధ్వర్యంలోనే తెలుగుదేశం ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోకు వ్యతిరేకంగా సిపి ఎం ఆధ్వర్యంలో వందలాది కుటుంబాల ప్రజలతో నిరంతరం పెద్దఎత్తున ఉద్యమాలు చేసి పేదల ఇళ్ళ ను కూల్చకుండా కాపాడుకున్న విషయం అందరికీ తెలుసు. ఈవిషయం ప్రజలు మర్చిపోయారని భావిం చటం హాస్యాస్పదంఅన్నారుఆఉద్యమం స్ఫూర్తితో డివిఆర్ కాలనీలో సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా స మస్యలపై పోరాటం చేస్తున్నదని వివరించారు.ప్రజా పోరాటాల ఎజెండాగా సిపిఎం ఉద్యమాలు చేస్తూ ప్ర జల పక్షాన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డివి ఆర్ కాలనీ సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు , పుల్లయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ యంగ్ హీరో సినిమాలో కమల్.?




కోలీవుడ్ సీనియర్ హీరో లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా ఇప్పుడు దర్శకుడు శంకర్ తో భారీ సీక్వెల్ "ఇండియన్ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ చిత్రం షూటింగ్ ని శంకర్ గ్రాండ్ లెవెల్లో తెరకెక్కిస్తుండగా మొత్తం రెండు భాగాలూ షూటింగ్ ని ఇపుడు చేస్తున్నట్టుగా టాక్ ఉంది. ఇక మరో పక్క కమల్ అయితే మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్ ప్రభాస్ "కల్కి 2898ఎడి" లో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే.అలాగే మరిన్ని భారీ చిత్రాలు లైనప్ తో కమల్ సిద్ధం అవుతుండగా మరో ఇంట్రెస్టింగ్ టాక్ ఇపుడు వినిపిస్తుంది. కోలీవుడ్ నుంచి యంగ్ హీరో శింబు నటిస్తున్న ఓ చిత్రంలో ముఖ్య పాత్రకి అయితే కమల్ లాక్ అయ్యినట్టుగా తెలుస్తుంది. ఇది ఓ భారీ బడ్జెట్ పీరియాడిక్ చిత్రం కాగా ఇందులో కమల్ కీలక పాత్ర చేయనున్నట్టుగా కోలీవుడ్ సినీ వర్గాలు చెప్తున్నాయి. మరి దర్శకుడు పెరియ స్వామి తెరకెక్కిస్తున్న ఈ డీటెయిల్స్ రావాల్సి ఉన్నాయి.

## టాక్ షో హోస్ట్ గా మంచు వారసుడు!



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మళ్లీ యాక్టివ్ అయిన సంగతి తెలిసిందే. కెరీర్ లో వృత్తి..వ్యక్తిగత కారణాలుగా కొంత గ్యాప్ తీసుకున్నప్పటికీ మళ్లీ రెట్టించిన ఉత్సాహంతో ముందుకొస్తున్నారు. ఇటీవలే భూమా మౌనికా రెడ్డిని రెండవ వివాహం చేసుకుని ఫ్యామిలీ లైఫ్ ని మొదలు పెట్టాడు. ఇదే సమయంలో కొత్త సినిమాల లైనప్ ని రివీల్ చేసాడు. 'అహం బ్రహ్మాస్మి'..'వాట్ ది ఫిష్' లాంటి సినిమాల్లో నటిస్తున్నట్లు తెలిపాడు. అలాగే మరో సినిమా పైప్‌లైన్‌లో ఉన్నట్లు రివీల్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా మనోజ్ మరో ఇంట్రెస్టింగ్ సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్ కోసం ఓ టాక్ షోని హోస్ట్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రోగ్రామ్ ని ప్రొడక్షన్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. దీనికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మనోజ్ షోకి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకూ మనోజ్ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది లేదు. చేసినంతకాలం సినిమాలు చేసి గ్యాప్ తీసుకున్నాడు. ఆ తర్వాత కుటుంబ జీవితం..కలతలతో కొంత డిస్టబెన్స్ కి గురయ్యాడు. ఈ క్రమంలో మీడియాకి పెద్దగా కనిపించ లేదు. రాజకీయాల్లోకి వస్తున్నట్లు? రకరకాల వ్యాపారాలు చేస్తున్నట్లు మీడియాలో వార్తలొచ్చాయి. అవేమి కాదు..మళ్లీ సినిమాల్లోకే వస్తున్నట్లు మనోజ్ తేల్చి చెప్పేసాడు. అయితే నటుడిగా నిలదొక్కు కుండానే ఓ ఛానల్ లో ప్రోగ్రామ్ చేయడం అన్నది ఆసక్తికరంగా మారింది. మనోజ్ ఇప్పుడు రెండు రకాల జర్నీలు చేయాల్సి ఉంది. ఓ వైపు సినిమాలు చేస్తూనే...టీవీ ప్రోగ్రామ్ లకు టైమ్ కేటాయించాలి. వాటిని దిగ్విజయంగా ముందుకు నడిపించాలి. ప్రస్తుతం ఉన్న పోటీని దృష్టిలో పెట్టుకునే మనోజ్ ఇలా రెండు పడవల ప్రయాణం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. హీరోలంతా సినిమాలు చేస్తూనే ఓటీటీలోనూ దూసుకుపోతున్నారు. నిర్మాణ రంగంలోనూ రాణిస్తున్నారు. బిజినెస్ లు రన్ చేస్తున్నారు. మనోజ్ కూడా ఉన్న సమయంలో ఫుల్ బిజీ అవ్వాలనే ఇలా ఇన్ని రకాల ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

## "జైలర్" కి ఫస్ట్ ఎవర్ రివ్యూ.!




కోలీవుడ్ వన్ అండ్ ఓన్లీ వన్ సూపర్ వన్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "జైలర్" కోసం అందరికీ తెలిసిందే. మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం రిలీజ్ కోసం ఫ్యాన్స్ చాలా ఎగ్జైటెడ్ గా ఉండగా ఈ చిత్రం మరికొన్ని రోజుల్లో అయితే రాబోతుంది.మరి మేకర్స్ కూడా సినిమా విషయంలో చాలా కాన్ఫిడెన్స్ గా ఉండగా లేటెస్ట్ గా ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ లేటెస్ట్ గా పెట్టిన పోస్ట్ ఒకటి ఓ రేంజ్ లో వైరల్ గా మారింది. జైలర్ సూపర్ హిట్ అన్నట్టుగా పెట్టిన ట్వీట్ సెన్సేషన్ గా మారింది. అయితే దీనిని గాను తమిళ సినీ ట్రాకర్స్ అయితే జైలర్ చిత్రానికి వచ్చిన మొట్ట మొదటి రివ్యూగా పరిగణిస్తున్నారు. ఇంతకు ముందు ఎప్పుడు కూడా అనిరుద్ ఏ చిత్రానికి ఇలా రిలీజ్ ముందు సినిమా రిజల్ట్ ఏంటి అనేది పోస్ట్ చేయలేదు కానీ జైలర్ ఒక్క చిత్రానికే మొదటి సారి చేయడంతో అయితే కింద కామెంట్స్ లో రీ పోస్ట్ లలో చాలా మంది జైలర్ ఫస్ట్ ఎవర్ రివ్యూ ఇది అంటున్నారు. దీనితో ఈ ట్వీట్ ఇప్పుడు క్రేజీ రెస్పాన్స్ తో వైరల్ గా మారింది.

## ట్విటర్ లో టాలీవుడ్ స్టార్ ఒకే ఒక్కడు!



సోషల్ మీడియాలో మహేష్.. బన్నీ.. చరణ్..తారక్..ప్రభాస్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వీళ్లతో పోల్చుకుంటే పవన్ కళ్యాణ్ ఫాలోయింగ్ సోషల్ మీడియాలో కాస్త తక్కువగానే ఉంటుంది. హీరోలంతా ప్రత్యేకంగా సోషల్ మీడియాకంటూ ఓటీమ్ ని ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తుంటారు గ్రాఫ్ మెరుగు పరుచుకోవడం కోసం ప్రత్యేకమైన స్ట్రాటజీని అనుసరిస్తుంటారు. పవన్ కళ్యాణ్ మాత్రం అలాంటి వాటిని పెద్దగా పట్టించుకోరు. ఎలాంటి స్ట్రాటజీలు కూడా వాడరు. నటుడిగా.. రాజకీయ నాయకుడిగా ఆయనకున్న క్రేజ్ ఉండనే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా గత నెలలో ట్విటర్లో మోస్ట్ సెర్చ్ బుల్ పర్సన్ గా పవన్ నిలివడం విశేషం. జులై నెలకు సంబంధించి రిలీజ్ చేసిన టాప్ 10 జాబితాలో పవన్ పేరుంది. టాలీవుడ్ నుంచి కేవలం పవన్ కళ్యాణ్ ఒక్కడే ఉన్నారు. మిగతా ఏ హీరో కూడా ఆ రేసులో లేరు. ఈ జాబితా రిలీజ్ చేసిన నెంబర్ వన్ స్థానంలో దేశ ప్రధాని నరేంద్ర మోది..రెండవ స్థానంలో క్రికెటర్ విరాట్ కోహ్లీ..మూడవ స్థానంలో బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్ ఉన్నారు. ఆ తర్వాత సునీల్ ఛత్రీ.. మహేంద్ర సింగ్ ధోనీ.. ఎల్విష్ యాదవ్..పవన్ కళ్యాన్..సీఎం యోగి..నటుడు సూర్య..విజయ్ నిలిచారు. దీంతో పవన్ కళ్యాణ్ గురించి గత నెలలో ట్విటర్ హీరోగా నిలిచారని చెప్పొచ్చు. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది మంది అభిమానులున్నారు. ఆయన్ని దేవుడిగా ఆరాదించేది ఎంతో మంది. ఇక జనసేన పార్టీ పెట్టిన తర్వాత పాపులారిటీ పెరిగింది. నటుడిగానే కాకుండా రాజకీయ నాయకుడిగానూ ఆయన గురించి తెలుసుకునే ప్రయత్నం జరిగింది. ఈ మధ్య కాలంలో ఏపీ రాజకీయాల్లో విమర్శల్లో భాగంగా పవన్ పేరు సంచలనంగా మారడంతో! ఆయన పేరు అన్నిచోట్లా హాట్ టాపిక్ గా మారింది. ఆ రకంగా నేషనల్ మీడియాని పవన్ బాగా ఆకర్షించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి పవన్ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా బాగా దుమారం రేపాయి. వలంటీర్ వ్యవస్థని తప్పుబడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలుగానీ.. మహిళల డేటా ప్రభుత్వం నుంచి లీకవుతుంద ని..అది తప్పుడు మార్గంలో వెళ్తోంది అన్న వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఇలా కొన్ని అంశాలు పవన్ ని ప్రత్యేకంగా ఫోకస్ చేసాయి.


## సూర్య రీరిలీజ్ కి తెలుగులో సెన్సేషనల్ రెస్పాన్స్.!




కోలీవుడ్ సినిమాలో ఉన్న హీరోస్ లో మన టాలీవుడ్ ఆడియెన్స్ లో కూడా ఎంతో ఇష్టమైన మోస్ట్ లవబుల్ హీరో ఎవరైనా ఉన్నారు అంటే అది స్టార్ హీరో సూర్య అని చెప్పడంలో డౌట్ లేదు. అయితే సూర్య హీరోగా నటించిన ఎన్నో ఐకానిక్ చిత్రాల్లో తెలుగులో కూడా అదిరే హిట్స్ అయ్యినవి కూడా ఉన్నాయి.మరి వాటిలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ తెరకెక్కించిన ఓ బ్యూటిఫుల్ లవ్ అండ్ ఫ్యామిలీ టేల్ చిత్రం "సూర్య సన్నాఫ్ కృష్ణన్" కూడా ఒకటి. అయితే లేటెస్ట్ గా స్టార్ట్ అయ్యిన రీ రిలీజ్ ట్రెండ్ లో ఈ చిత్రం రిలీజ్ తెలుగు సహా తమిళ భాషల్లో కూడా కన్ఫర్మ్ చేయగా మరి తెలుగు స్టేట్స్ లో పలు చోట్ల సూర్య సన్నాఫ్ కృష్ణన్ సినిమా పడింది.మరి దీనికి మన వాళ్ళు సెన్సేషనల్ రెస్పాన్స్ అందించారు. ఆ సినిమాలో పలు సీన్స్ సహా సాంగ్స్ కి థియేటర్స్ లో మన టాలీవుడ్ స్టార్ హీరో సినిమాల రేంజ్ రెస్పాన్స్ ని ఇస్తున్నారు. దీనితో సూర్య ని మన టాలీవుడ్ అడాప్ట్ చేసుకున్న కొడుకు అని ఎందుకు అంటారో మళ్ళీ ప్రూవ్ అయ్యింది అని ప్రముఖులు అంటున్నారు. ఇక నెక్స్ట్ సూర్య నుంచి "కంగువా" అనే భారీ చిత్రం ఉంది దానికెలా ఉంటుందో చూడాలి ఇక.

## 24 ఏళ్ల తర్వాత రజనీ-రమ్యకృష్ణ జోడీ!





సూపర్ స్టార్ రజనీకాంత్-రమ్యకృష్ణ జోడీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నీలాంబరి-నరసింహ పాత్రల మధ్య సన్నివేశాలు రక్తికట్టిన వైనం అద్భుతం. రెండు పాత్రల మధ్య నువ్వా? నేనా? అన్న తగ్గాఫ్ వార్ ఎంతో ఇంట్రెస్టింగ్. రజనీ-రమ్యకృష్ణ కెరీర్ కి ఆ సినిమా ఓ మైల్ స్టోన్ లాంటింది. వీలనీ పాత్రలో నీలాంబరి నటన నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. రజనీ-రమ్యకృష్ణని కొత్తగా ప్రజెంట్ చేసిన చిత్రమది. అయితే ఆ క్రేజీ కాంబినేషన్ మళ్లీ చేతులు కలిపింది లేదు. అంత పెద్ద హిట్ సినిమా ఇండస్ట్రీకి అందించినా..మళ్లీ ఆ జోడిని కలపాలని ఏ దర్శకుడికి తట్టలేదు. తాజాగా 24 ఏళ్ల అనంతరం 'జైలర్' సినిమాలో ఆ జంట కనిపించబోతుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తోన్న చిత్రం రమ్యకృష్ణ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇద్దరు 24 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాలో రమ్యకృష్ణ పాత్ర ఎలా ఉంటుంది? అన్న ఆసక్తి మొదలైంది. రజనీకి ధీటుగా ఆ పాత్రని మల్చుతున్నారా? లేక కేవలం కీలక పాత్రకే పరిమితం చేస్తారా? అన్నది చూడాలి. ఏది ఏమైనా రెండు దశాబ్దాల తర్వాత ఆ జోడీని మళ్లీ తెరపై చూడటం ఆసక్తికరమే. నాటి నరసింహ జ్ఞాపకాల్లో వెళ్లిపోవడం ఖాయం. మళ్లీ నీలాంబరి-నరసింహని ప్రేక్షకులు థియేటర్లో తలుచుకోవడం ఖాయం. ఆయా పాత్రలు ఎలా ఉన్నా? ఒకప్పుడు నరసింహ మళ్లీ ప్రేక్షకుల నోళ్లలో నానుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే రిలీజ్ అయిన జైలర్ ప్రచార చిత్రాలు అభిమానుల్లో కాక పుట్టిస్తున్నాయి. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. రజనీ లో పవర్ ఫుల్ స్టైల్ మళ్లీ చాలా కాలానికి సినిమాలో కనిపిస్తోంది. ఇలా రమ్యకృష్ణ ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఛాన్సులు అందుకోవడంతో నీలాంబరి జోరు ఏమాత్రం తగ్గలేదని అనిపిస్తోంది. 'బాహుబలి' తర్వాత బిజీ నటి అవుతుందని భావించినా సెలక్టివ్ గానే సినిమాలు చేసింది. అయితే అవి పాత్ర పరంగా ఆమెని ప్రత్యేక స్థానంలో నిలబెడుతున్నాయి.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.